www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | శనివారం 15, నవంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 177 | పేజీలు: 08 | వెల: 5/





# జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయభేరి
- ప్రతి రౌండ్‌లోనూ సత్తా చాటిన కాంగ్రెస్
- 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు
- ఫలించిన కాంగ్రెస్ లోకల్ నినాదం
- 'కారు'కు రెండో పంక్చర్
- సీఎం రేవంత్‌రెడ్డిదే ఈ విజయం
- కేటీఆర్‌కు రెండో ఓటమి
- ప్రచారంలో కేటీఆర్ ఫస్ట్
- పోల్ మేనేజ్‌మెంట్, ఫలితాల్లో రేవంత్ బెస్ట్
- ఖంగుతిన్న 'కమలం'
- ఫలించని కిషన్‌రెడ్డి, సంజయ్ 'హిందూకార్డు'
- కాంగ్రెస్‌ను గెలిపించిన ముస్లిములు
- ఓడినా ధీటుగా పోరాడిన బీఆర్ఎస్

హైదరాబాద్,నవంబర్ 14 (వార్త వేదిక సూర్య): హెూరాహెూరీగా సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం కాంగ్రెస్ వైపే మొగ్గుచూపింది. ఐదారు వేల మెజారిటీతో గట్టెక్కుతుందనుకున్న కాంగ్రెస్ మెజారిటీ 20 వేలు దాటగా.. ప్రచారంలో దూసుకుపోయిన బీఆర్ఎస్..ఫలితంలో మాత్రం దారుణంగా చతికిల పడింది. కాంగ్రెస్ పోల్‌మేనేజ్‌మెంట్ ముందు కేటీఆర్ వ్యూహం వెలవెలబోయింది. అయితే.. బీఆర్ఎస్ అభ్యర్థి రాజకీయంగా కొత్త అయినప్పటికీ, అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చారు.

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నవీన్ యాదవ్ కు 98,988 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 17,061 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇండిపెంటెంట్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారిలో బేర బాలకిషన్ కు అత్యధికంగా 175 ఓట్లు వచ్చాయి. నోటాకు 924 మంది ఓటు వేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇదే బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 25 వేలు ఓట్లు వచ్చాయి. ఈసారి ఆ ఓట్లు కూడా రాకపోవడం విశేషం.

ఇది సీఎంగా రేవంత్‌రెడ్డి రెండో విజయం కాగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌కు రెండవ ఓటమి. బీఆర్ఎస్‌కు ఈ ఉప ఎన్నికలో సెంటిమెంట్ అస్త్రం పనికిరాలేదు. టీడీపీ సానుభూతిపరులు, కమ్మ సామాజివర్గం, సెటిలర్లు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత వైపు మొగ్గుచూపినా.. మాగంటి గోపీనాథ్ మూడుసార్లు గెలిచిన మెజారిటీ కంటే, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సాధించిన మెజారిటీనే ఎక్కువ కావడం విశేషం.

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయభేరి మోగించిన కాంగ్రెస్.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ, అప్రతిహత జైత్రయాత్ర కొనసాగించింది. ఈ రెండు ఉప ఎన్నికలూ రేవంత్ సీఎంగా, కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జరిగినవే. ఇక ఈ రెండు ఉప ఎన్నికల్లోనూ పరాజయం మూటకట్టుకున్న బీజేపీ ఎన్నికల ప్రచారంలో సంధించిన హిందూకార్డు, ఎందుకూ అక్కరకు రాకుండా పోయింది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకూ తన భుజం మీద వేసుకున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తన పార్టీ అభ్యర్థికి కనీసం గతంలో వచ్చిన ఓట్లు కూడా తీసుకురావడంలో విఫలమయ్యారు. ముస్లిములకు వ్యతిరేకంగా హిందూ ఓటు బ్యాంక్ పోలరైజేషన్‌కు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వాడిన హిందూ అస్త్రం కనీస స్థాయిలో కూడా ఫలించలేదు.

ఇక జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయాన్ని ముస్లిములు శాసించగా, తెరవెనుక మజ్లిస్ కథ నడిపింది. సూటిగా చెప్పాలంటే ఇది మజ్లిస్ దన్నుతో కాంగ్రెస్ సాధించిన విజయం. మొత్తంగా ఇప్పుడ ది కాంగ్రెస్ 'నవీన' జూబ్లీహిల్స్‌గా మారింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ తొలిసారి విజయం సాధించింది.

మిగతా 2లో..

## 'జూబ్లీహిల్స్'ను గెలిపించిన జోడెద్దులు!

- సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఉమ్మడి కృషితో గెలిచిన ఉప ఎన్నిక
- మంత్రులను డివిజన్ల వారీగా మోహరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పార్టీ నేతలను ప్రచారంలో దింపిన మహేష్‌కుమార్ గౌడ్



హైదరాబాద్,నవంబర్ 14(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో జోడెద్దులు కలసి కాంగ్రెస్‌ను గెలిపించాయి. పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, సీఎం రే వంత్‌రెడ్డి ఉమ్మడి కృషి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించింది. ఉప ఎన్నిక మొదలయినప్పటి నుంచీ ప్రచారం ముగిసే వరకూ..

మిగతా 2లో..

## ఇది భూకంపం వచ్చే ముందు వచ్చే

# అలర్ట్ లాంటిది



- వ్యవహారశైలి మార్చుకోకపోతే భూకంపం వచ్చి కాలగర్భంలో కలిసిపోతారు
- కిషన్ రెడ్డినే అభ్యర్థిగా మారి పనిచేస్తే 17 వేల ఓట్లు వచ్చాయి
- కిషన్ రెడ్డిగారు.. సచివాలయానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నా
- కేంద్రం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులపై చర్చిద్దాం
- హరీష్ గారు.. మీ అసూయను తగ్గించుకోండి
- కేటీఆర్... మీ అహంకారాన్ని తగ్గించుకోండి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాల సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 14(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కోసం కృషి చేసిన అందరికీ అభినందనలు.గెలుపు కోసం సహకరించిన తెలంగాణ సమాజానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచింది. ఎన్నికల్లో నెగ్గితే ఉప్పొంగడం.. ఓడితే కుంగి పోవడం కాంగ్రెస్‌కు తెలియదు. ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడటం.. అధికారంలో ఉంటే సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసు. అందుకే ప్రజల్లో కాంగ్రెస్ పై ఇప్పటికీ ఆదరణ తగ్గలేదు. ఈ ఎన్నికల్లో ప్రజల

మిగతా 2లో..



# బీజేపీ కూటమికే దక్కిన బీహార్

- బీహార్‌లో ఎన్డీయే సునామీ
- 202 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఏ కూటమి
- ఘోరంగా పరాజయం పాలైన మహాఘట్‌బంధన్
- ప్రభావం చూపని ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ
- కూటమికి అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

పాట్నా,నవంబర్14(వార్త వేదిక సూర్య):బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే స్పష్టమైన ఆధిక్యం కనబర్చింది. ఎగ్జిట్ పోల్ అంచనాలను మించి 202 సీట్లలో గెలుపొంది చరిత్ర సృష్టించింది. బిజెపి ఒంటరిగా దాదాపు 99 సీట్లను గెల్చుకోవడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే సునామీ సృష్టించింది. భారతీయ జనతా పార్టీ , జనతా దళ్ (యునైటెడ్) తో పాటు, ఎన్డీఏ కూటమిలో కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా (సెక్యులర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా నేతృత్వంలోని రాష్ట్రియ లోక్

మిగతా 2లో..

## 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- శాఖల వారీగా పాల పాలసీపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- ఏర్పాట్లు, పాలసీ రూపకల్పనపై రేవంత్ సమీక్ష

హైదరాబాద్,నవంబర్14(వార్త వేదిక సూర్య):డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించ బోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం



ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల

మిగతా 2లో..

## రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

- సిఎస్‌తో ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందం ప్రతినిధుల చర్చలు

హైదరాబాద్,నవంబర్14 (వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మూసి నది సుందరీకరణ, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్రంలో రోడ్ల విస్తరణ తదితర ప్రాజెక్టులపై ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శుక్రవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో వివిధ

మిగతా 2లో..






# ఓటమితో కుంగిపోం!

- జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కుదేలయింది
- మా తప్పులు సమీక్షించుకుంటాం
- గెలవాల్సింది పార్టీలు కాదు, గెలవాల్సింది ప్రజలు
- ఎలక్షన్ కమిషన్, పోలీస్ పనితీరుపైనా చర్చ జరగాలి
- జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తెలంగాణ భవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో కలిసి మాట్లాడిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 14(వార్త వేదిక సూర్య): ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు. వారికి తోడుగా ప్రతి బూత్‌లో స్థానిక జూబ్లీహిల్స్ పార్టీ శ్రేణులు, నాయకులు కూడా కష్టపడ్డారు. వారందరికీ ధన్యవాదాలు. వారు కూడా మా అభ్యర్థికి రాజకీయ అనుభవం లేకపోయినా, చాలా కష్టపడి ఎన్నికల్లో గెలుపు కోసం పోరాటం చేశారు.

మాగంటి సునీత కి కూడా అభినందనలు చెప్తున్నాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు, ప్రజలకి పేరుపేరునా ధన్యవాదాలు. ఎన్నికల్లో పార్టీకి గణనీయమైన

మిగతా 2లో..

## స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

- అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి హాజరు

హైదరాబాద్,నవంబర్14(వార్త వేదిక సూర్య): పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో శుక్రవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



విచారించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని పిటిషనర్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తరపు న్యాయవాదులు

మిగతా 2లో..

## నేడు బీహార్.. రేపు బెంగాల్

- బీహార్‌లో సొంతంగా 92 స్థానాల్లో గెలుపు
- జూబ్లీహిల్స్‌లో గెలిచింది ఎంఐఎం మాత్రమే
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):నేడు బిహార్‌లో విజయం సాధించామని.. రేపు పశ్చిమ బెంగాల్‌లో సైతం బీజేపీ విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై శుక్రవారం నాంపల్లిలోని

మిగతా 2లో..



## ఉగ్రవాదులకు హెచ్చరిక

- ఢిల్లీ బాంబర్ ఉమర్ ఇల్లు పేల్చివేత

శ్రీనగర్,నవంబర్14(వార్త వేదిక సూర్య):దిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడుకు కారణమైన ముష్కరుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా బలగాలు పేల్చి వేశాయి. దేశద్రోహానికి పాల్పడ్డ ఈ దుండగుడి ఇంటిని పేల్చేయడం ద్వారా గట్టి సమా ధానం ఇవ్వాలని, గట్టి సందేశం ఇవ్వాలని

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# 'జూబ్లీహిల్స్'ను గెలిపించిన జోడెద్దులు!

(మొదటి పేజీ తరువాయి)

వారిద్దరూ ఎవరి స్థాయిలో వారు, పార్టీ అభ్యర్థి విజయం కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. కాబట్టి జూబ్లీహిల్స్ విజయం జోడెద్దులదేనన్న వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ చారిత్రాత్మక విజయం, రాష్ట్రంలో ప్రజాభిమానాన్ని ప్రతిబింబిస్తోందని టీపీసీసీ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకంలో సమన్వయం, వ్యూహాత్మక ప్రణాళికలు ఈ విజయానికి ప్రధాన కారణమని నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన మొదటి ఉప ఎన్నికలోనే పార్టీకి గ్రాండ్ విక్టరీ అందించడం మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి..మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఆఫీస్ బేరర్స్‌తో నిరంతరం సమీ క్షలు నిర్వహిస్తూ, స్పష్టమైన దిశానిర్దేశంతో గెలుపు దిశగా నడిపించారు. ఎన్నికల ప్రక్రియ అంతటా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రేయింబవళ్ళు శ్రమించి, ప్రతీ బూత్, ప్రతీ డివిజన్ స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పోల్ మేనేజ్మెంట్‌ను కచ్చితమైన శైలిలో మలిచారు. ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారి సమన్వయం, సీఎం-టీపీసీసీ చీఫ్ కలిసి నిర్వహించిన తరచు జూమ్ సమావేశాలు, నేతలతో నిరంతర కమ్యూనికేషన్ ఈ విజయాన్ని మరింత బలపరిచాయి.

పార్టీ వ్యూహాలు, ఏరియా వైజ్ పర్యవేక్షణ, గ్రౌండ్ లెవెల్‌లో కేడర్‌కు ఇచ్చిన దిశానిర్దేశం అన్ని కలిసి పనిచేయడంతో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించగలిగింది. పోల్ మేనేజ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో టీపీసీసీ చీఫ్ పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. ఈ విజయం రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచుతున్న విశ్వాసానికి నిదర్శనం కాగా, రాబోయే రోజుల్లో కూడా సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేయడానికి ఈ ఫలితం ప్రేరణగా మారనుంది.

## 8, 9 తేదీల్లో తెలంగాణ
# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు అంశాల మీద చర్చించారు. సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించాలి. డిసెంబర్ 9 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లో సివరేజ్ ప్లాంట్ ల నిర్మాణం. రోడ్ల విస్తరణ, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ విద్యుత్ అనుసంధానం, టి.ఎస్.ఆర్.టి.సి, యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటి లలో చేపట్టే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ వివరాలు, ఆర్థిక పరమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పరస్పర సహకారంతో నిర్దేశిరచిన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనువైనదని దేశంలో ఫాస్ట్ గ్రోయింగ్ స్టేట్ గా ఉన్నదని అన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళిక కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, టిజిఐఐసి డైరెక్టర్ శశాంక, మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ సమక్షంలో ఎమ్మెల్యేల విచారణ

(మొదటి పేజీ తరువాయి)

క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అలాగే ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పిటిషనర్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం విచారించనున్నారు. తెల్లం వెంకట్రావుకు పిటిషనర్‌గా ఎమ్మెల్యే కేపీ వివేక్ ఉన్నారు. అలాగే ఎమ్మెల్యే సంజయ్‌కి పిటిషనర్‌గా ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఉన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను పిటిషనర్ తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేయనున్నారు. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ శుక్రవారం అంటే.. నవంబర్ 14వ తేదీన ప్రారంభమైంది. ఇది రేపు సైతం కొనసాగుతుంది. ఈ విచారణ స్పీకర్ సమక్షంలో జరుగుతోంది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిపై జగదీష్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కల్వకుంట్ల సంజయ్ అనర్హత పిటిషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. గతంలో పిటిషనర్లుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిన అనంతరం ఈ విచారణ వాయిదా పడింది. వాస్తవానికి నవంబర్ 12, 13 తేదీల్లో ప్రతివాదులుగా ఉన్న పోచారం, అరికెపూడిని పిటిషనర్ల తరపు న్యాయవాదులు క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సి ఉంది. కానీ స్పీకర్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమాల కారణంగా ఈ విచారణ వాయిదా పడింది. దీంతో తిరిగి నవంబర్ 14,15 తేదీల్లో విచారణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఆవరణలో సందర్శకులు, మీడియాపై ఆంక్షలు విధించారు. ఇక ఇద్దరు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన అనర్హత పిటిషన్లకు సంబంధించిన ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

# ఉగ్రవాదులకు హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించారు. ఢిల్లీ పేలుడు ఘటన దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎర్రకోట వద్ద పేలుడు చోటుచేసుకున్న కారును నడిపిన ప్రధాన నిందితుడు డాక్టర్ ఉమర్ నబీ ఇంటిని భద్రతా దళాలు పేల్చివేశాయి. జమ్మూకశ్మీర్ పుల్వామాలోని అతడి ఇంటి వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ కూల్చివేత ప్రక్రియను చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ పేలుడుపై కొనసాగుతోన్న దర్యాప్తులో భాగంగా ఉమర్ ఇంటిని ధ్వంసం చేసినట్లు తెలిపాయి. సోమవారం ఎర్రకోట వద్ద జరిగిన పేలుడులో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. హ్యుందాయ్ ఐ20 కారు కారణంగానే ఈ పేలుడు జరిగిందని అధికారులు గుర్తించారు. పలు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా దీన్ని డాక్టర్ ఉమర్ నబీ నడిపినట్లు కనుగొన్నారు. కారులో దొరికిన ఆనవాళ్లను అతడి కుటుంబసభ్యుల డీఎన్ఏతో పరీక్షించగా.. కారు నడిపింది ఉమరే అని తేల్చారు. ఈ పేలుడులో అతడు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు నిర్ధరించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను అధికారులు ఛేదిస్తున్న క్రమంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకుంది. నిందితుడు ఉమర్‌కు ఈ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఉగ్ర నెట్‌వర్క్ వెనుక ఎవరున్నారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే

మొదటి పేజీ తరువాయి..

కౌంటింగ్ మొదలైన తర్వాత అన్ని రౌండ్లలోనూ బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ యాదవ్ హవా సాగింది. ఎక్కడా బీఆర్ఎస్ అభ్యర్థి సునీత ఆయనకు పోటీ ఇవ్వలేకపోయారు. ఇక బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి కనీస స్థాయిలో పోటీ ఇవ్వలేక, కౌంటింగ్ మధ్యలోనే నిష్క్రమించిన విషాదం. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి గరికపాటి మోహన్‌రావు.. వరంగల్ నుంచి ఎంతమంది బీజే పీ కార్యకర్తలను తరలించి, ప్రచారంలో మోహరించినా ఫలితం దక్కలేదు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, డికె అరుణ వంటి ప్రముఖుల ప్రచారం ఎలాంటి ఫలితం ఇవ్వలేకపోయింది.

ఇక ఈ ఉప ఎన్నికలో బీజేపీ-టీడీపీ పొత్తు పెద్దగా ఫలించినట్లు కనిపించలేదని ఫలితం రుజువు చేసింది. ఏపీలో రెండు పార్టీల మధ్య



పొత్తు ఉన్నప్పటికీ, జూబ్లీహిల్స్‌లో మాత్రం ఎవరి దారి వారిదే అన్నట్లు కనిపించింది. పైగా టీడీపీ కార్యకర్తలు-కమ్మ సామాజికవర్గం గంపగుత్తగా బీఆర్ఎస్‌కు జైకొట్టడం విశేషం.

ఈ ఎన్నిక సీఎం రేవంత్‌రెడ్డి సత్తాను మరోసారి చాటింది. సీఎంగా ఉండి ప్రతిరోజూ ప్రచారానికి వచ్చిన రేవంత్.. డివిజన్‌కు ఒక మంత్రిని ఇన్చార్జిగా నియమించి ఫలితం రాబట్టారు. ఆర్థిక వనరుల వ్యవహారంలో ,ఎవరికీ అందనంత ఎత్తులో కాంగ్రెస్‌ను ఉంచిన రేవంత్.. మజ్లిస్‌తో చేసిన సమన్వయం సూపర్‌హిట్టయింది.

లోకల్ అభ్యర్థి-బీసీకి టికెట్ ఇవ్వడం.. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులిద్దరూ ఓసీలు కావడం కాంగ్రెసుకు కలసివచ్చింది. ఈ ఉప ఎన్నికలో విజేత నవీన్ యాదవ్ అయినప్పటికీ.. అసలు విజేత మాత్రం రేవంత్‌రెడ్డి మాత్రమే అన్నది మనం మనుషులం అన్నంత నిజం. ఈ ఉప ఎన్నిక విజయంతో రేవంత్ నాయకత్వం వద్ద మరోసారి కీలకనేతగా మారారు. బీహార్ ఎన్నికల్లో బొక్కాబోర్లాపడి.. దారుణ విషాదంలో ఉన్న కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి, జూబ్లీహిల్స్ గెలుపు ఎడారిలో ఒయాసిస్సు లాంటిదే.

### ఫలించని కేటీఆర్ వ్యూహం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం కోసం కేటీఆర్ ఏర్పాటుచేసిన వార్‌రూమ్ వ్యూహాలు ఏమాత్రం ఫలించలేదు. మీడియా-సోషల్‌మీడియా ప్రచారంలో కాంగ్రెస్ కంటే ముందున్న బీఆర్ఎస్.. పోల్‌మేనేజ్‌మెంట్‌లో మాత్రం కాంగ్రెస్‌తో ఏమాత్రం పోటీపడలేక చేతులెత్తేసింది. బీఆర్ఎస్ మీడియా మేనేజ్‌మెంట్ ముందు అధికార కాంగ్రెస్ వెలవెలబోయినప్పటికీ, క్షేత్రస్థాయిలో చేసిన పోల్‌మేనేజ్‌మెంటే నవీన్‌యాదవ్‌ను గెలిపించేందుకు కారణమయింది.

రేవంత్‌రెడ్డి నెరవేర్చని ఎన్నికల హామీలను.. కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు ఏకరువు పెట్టినప్పటికీ, జూబ్లీహిల్స్ ఓటరు మాత్రం చేయెత్తి జైకొట్టారు. ఇది గత రెండేళ్లలో రెండుసార్లు వచ్చిన ఉప ఎన్నికల్లో కేటీఆర్ సారధ్యం-సామర్ధ్యానికి వచ్చిన తీర్పు.

### అసదుద్దీన్ ఒవైసీ కృతజ్ఞతలు

జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను గెలిపించినందుకు మజ్లిస్ పార్టీ



అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ దిగజారిపోయిన పార్టీ అని.. తనను విమర్శిస్తే బలపడతానని బీఆర్ఎస్ భావిస్తోందని విమర్శలు గుప్పించారు. అజారుద్దీన్‌పై ఉన్న కోపాన్ని తనను విమర్శించడం ద్వారా తీర్చుకుంటున్నారని అన్నారు. బీహార్‌లో ఐదు స్థానాల్లో తమ పార్టీ విజయం సాధించిందని అస దుద్దీన్ తెలిపారు. బీజేపీని ఆపే శక్తి ఆర్జేడీకి లేదని ఆయన అన్నారు. తమకు ఓటు వేసిన బీహార్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియ జేశారు. ఐదు స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారని, బీహార్ ప్రజలు ఇచ్చిన తీర్పును స్వీకరిస్తున్నామని ఒవైసీ అన్నారు.

# బీజేపీ కూటమికే దక్కిన బీహార్

(మొదటి పేజీ తరువాయి)

మోర్చా ఉన్నాయి. మొత్తం 122 స్థానాలు మెజారిటీ మార్కుగా ఉన్న బీహార్‌లో.. ఈ కూటమి 200కు పైగా స్థానాలతో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించేందుకు రంగం సిద్ధమైంది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అసలు ప్రభావం చూపలేదు. ఎంఐఎం ఐదు సీట్లను గెల్చుకోవడం విశేషం. రాహుల్ గాంధీ ఓట్ చోరీ అస్సలు పనిచేయాలేదు. బీహార్‌లో నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ సంవత్సరం బీహార్‌లో 1951 నుండి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 66.91 శాతం ఓటింగ్ నమోదైంది. బీజేపీ నేతలు కూడా ఊహించని రీతిలో బీహార్ ఫలితాలు వెలువడుతున్నాయి. సర్వేల అంచనాలు కూడా తారుమారు అవుతూ ఫలితాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 200 మార్కు దాటి 202 నాటౌట్ దిశగా దూసుకెళ్తోంది. బీజేపీ 90 శాతం స్ట్రైక్‌రేట్‌తో దూసుకెళ్తోంది. ఎవరూ ఊహించని రీతిలో బీహారీయులు అద్భుతమైన తీర్పును ఇచ్చారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. నవంబర్ 6, 11 తేదీల్లో ఓటింగ్ జరిగింది. ఇక నవంబర్ 11న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. ఈ ఎగ్జిట్ పోల్స్‌లో ఎన్డీఏకు దాదాపుగా 140 నుంచి 160 స్థానాలు వస్తాయని అంచనాలు వేశాయి. తీరా ఎన్నికల ఫలితాలు నాటికి అంతా రివర్స్ అయింది. సర్వే అంచనాలకు మించి ఫలితాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి 201 దాటి వెళ్లిపోతుంది. విపక్ష కూటమి క్రమక్రమంగా తగ్గుకుంటూ వస్తోంది. ఆర్జేడీ కంచుకోటలో కూడా ఆ పార్టీకి వ్యతిరేక పవనాలు వీచాయి. ఎక్కడా కూడా ఆర్జేడీ ప్రభావం చూపించలేదు. ఇక కాంగ్రెస్ పరిస్థితి మరీ దారుణం. హస్తం పార్టీ ఏ మాత్రం ప్రభావం చూపించలేదు. ఓట్ల లెక్కింపు ప్రారంభమై మూడు గంటలు దాటే సమయానికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ 180కి పైగా స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఉదయం 11.30 గంటల సమయానికి ఎన్డీయే కూటమి 187 స్థానాల్లోనూ, మహాగట్ బంధన్ 49 స్థానాల్లోనూ ఆధిక్యంలో ఉన్నాయి. ఎన్డీయే అద్భుత ప్రదర్శన ఆ కూటమి శ్రేణుల్లో సంతోషాన్ని నింపుతోంది. కడపటి వార్తలు అందే సమయానికి ఎన్‌డిఏ దాదాపుగా 203 సీట్లలో గెలుపొందింది. బీహార్‌లో ఈ స్థాయి విజయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందుగానే ఊహించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే సాధించబోయే సీట్ల గురించి ముందుగానే చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 160కి పైగా సీట్లు గెలుచుకుంటుందని, మూడింట రెండు వంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. గత వారం కూడా అమిత్ షా ఇదే విషయాన్ని మరోసారి నొక్కి చెప్పారు. ఆయన చెప్పినట్టుగానే బీహార్‌లో ఎన్డీయే కూటమి దూసుకెళ్లడం విశేషం. హార్‌లో ఎన్డీయే కూటమిని పంచ పాడవులతో అమిత్ షా పోల్చారు. ఎన్డీయే కూటమి కింద బీజేపీ, జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ, హిందుస్థానీ అవామీ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు జట్టు కట్టాయి. తామంతా ఐక్యంగా ఉన్నామని అమిత్ షా గత వారం ప్రకటించారు. ఇక, ఎగ్జిట్ పోల్స్ కూడా ఎన్డీయే కూటమికే మద్దతు ఇచ్చాయి. దాదాపు అన్ని సర్వేలు నితీష్ కుమార్ నేతృత్వంలోని కూటమికి స్పష్టమైన విజయాన్ని అందించాయి. బీహార్ ముఖ్యమంత్రి, నితీష్ కుమార్, ఇతర జాతీయ ప్రజాస్వామ్య కూటమి నాయకులకు ప్రధాని నరేంద్ర మోడీ తాజాగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో అధికార



కూటమి విజయం సాధించినందుకు ఆయన అభినందించారు. ఈ 'అద్భుతమైన ప్రజల తీర్పు'తో బీహార్ ప్రజలకు సేవ చేసే శక్తి ఎన్డీఏకు లభిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్డీఏ బీహార్‌లో అన్ని రకాల అభివృద్ధిని అందించడం వల్లే ఈ అఖండ విజయం సాధ్యమైందని ప్రధాని వరుస 'ఎక్స్' పోస్టుల్లో తెలిపారు. ఈ విజయాన్ని సుపరిపాలన విజయం, అభివృద్ధి విజయం, ప్రజా సంక్షేమ స్ఫూర్తి విజయం, సామాజిక న్యాయం విజయంగా ఆయన అభివర్ణించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏను చారిత్రక, అపూర్వ విజయంతో ఆశీర్వదించిన బీహార్ ప్రజలకు ఆయన తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. మహాఘటబంధన్ అబద్దాలను బహిర్గతం చేయడానికి అలుపెరుగకుండా కృషి చేసిన ఎన్డీఏ కార్యకర్తలకు కూడా ప్రధాని ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ బీహార్ అభివృద్ధి కోసం ఈ కూటమి నిరంతరం కృషి చేస్తుందని, తద్వారా ప్రతి యువతకు, మహిళకు శ్రేయస్సుతో కూడిన జీవితానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో బీహార్ అభివృద్ధికి, అక్కడి మౌలిక సదుపాయాలకు, రాష్ట్ర సంస్కృతికి కొత్త గుర్తింపు తీసుకురావడానికి చురుకుగా పనిచేస్తామని ప్రధాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జితన్ రామ్ మాంఝీ, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# ఓటమితో కుంగిపోం!

(మొదటి పేజీ తరువాయి)

ఓటు శాతం నమోదు అయింది. ప్రతి ఎన్నికల్లో గెలవాలని పోటీ చేస్తాము. గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలను ఎత్తిచూప డంలో... ఎన్నికల్లో మా పార్టీ నిజాయితీగా, చిత్తశుద్ధిగా పోరాడింది.ఎన్నికలు ఎలా జరిగాయో ప్రతి ఒక్కరూ చూశారు. ప్రతి సర్వేలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని అన్ని సర్వే ఏజెన్సీలు చెప్పాయి. ఈ ఎన్నిక కొత్త ఉత్సాహాన్ని, కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ ఎన్నిక ద్వారా స్పష్టమైన ప్రత్యామ్నాయం భారత రాష్ట్ర సమితి అని ప్రజలు తీర్పునిచ్చారు. ఈ అంశాన్ని సానుకూల అంశంగా పార్టీ పరిగణిస్తున్నది.

2014 నుంచి 2023 వరకు 7 ఉప ఎన్నికలు జరిగాయి. అన్ని ఉప ఎన్నికల్లో అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికల్లోనూ గెలవలేదు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కూడా ఒకటి, రెండు సీట్లకే పరిమితమైంది. ఒక్క ఉప ఎన్నికల్లో గెలవకపోయినా, డిపాజిట్లు కోల్పోయినా అప్పటి ప్రతిపక్ష పార్టీ అధికారంలోకి వచ్చింది.

ప్రభుత్వ వైఫల్యాలను, ఆరు గ్యారెంటీల అమలును, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోయాము. కులము, మతము పేరుతో రాజకీయం చేయలేదు. ప్రజలకు అవసరమైన అంశాలను మాత్రమే ప్రచారంలో చర్చకు పెట్టాం. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు బూతులు మాట్లాడినా, ప్రచారం సందర్భంగా మేము హుందాగా ఉన్నాం.

10 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన పార్టీగా మేము చేసిన అభివృద్ధిని చూపించాము. 5300 కోట్ల అభివృద్ధిని నియోజకవర్గానికి చేశామని ప్రజల ముందుకు పెట్టాము. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఎగ్గొట్టిన ప్రతి ఒక్క అంశాన్ని 'బాకీ కార్డు' రూపంలో ప్రజల ముందుకు తీసుకుపోయాం. హైడ్రా నుంచి మొదలుకొని, ఆటో అన్నల సమస్యల వరకు అనేక అంశాలను ప్రచారం సందర్భంగా ప్రజలకు తెలియజేసేలా ప్రచారం చేశాం. ఈ విధంగా మా ప్రభుత్వం మాట్లాడక తప్పని పరిస్థితి తీసుకు వచ్చాం. మా ఒత్తిడి కారణంగానే గ్యారెంటీల అమలుపైన ముఖ్య మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం సమీక్ష చేసే స్థాయిలో ఒత్తిడి తీసుకువచ్చాం.

మంత్రివర్గంలో మైనారిటీలకు స్థానం లేదని, ఆటోలకు జరుగుతున్న అన్యాయం పైన మా పార్టీ గళమెత్తితే, ప్రభుత్వం ఒత్తిడికి లోనై వారికి స్థానం కల్పించాల్సి వచ్చింది. గెలవాల్సింది పార్టీలు కాదు, గెలవాల్సింది ప్రజలు అని నమ్మే పార్టీ మాది. ఈ ఎన్నిక ఏ విధంగా జరిగిందో ప్రజల్లో, మీడియాలో చర్చ జరగవలసిన అవసరం ఉన్నది.

ఎన్ని రకాలుగా అక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడిందో నెల రోజుల ముందు చెప్పాం. స్వయంగా అభ్యర్థి తమ్ముడికి దొంగ ఓట్లు ఉండడం, దొంగ ఓటరు కార్డుల పంపిణీ, షెడ్యూల్ మొదలు పోలింగ్ రోజు వరకు జరిగిన అక్రమాల గురించి ఎన్నికల కమిషన్‌కు అనేక ఫిర్యాదులు చేశాం. కానీ ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేశాం. ఎలక్షన్ కమిషన్ మరియు పోలీస్ పనితీరుపైనా చర్చ జరగాలి. ఈ విధంగా ఎన్నికలు జరిగిన తీరుపైన ప్రజాక్షేత్రంలో చర్చ జరగవలసిన అవసరం ఉన్నది.

ఏదేమైనా ప్రజా తీర్పుని మేము గౌరవిస్తాం. ఈ ఎన్నిక ఫలితం పైన కూడా ఆత్మ విమర్శ చేసుకుంటాం. ఈ ఎన్నికల్లో మరింత ఓటింగ్ జరిగి ఉండాల్సింది. మాకు ఈ ఎన్నికల్లో మంచి ఓటింగ్ వచ్చింది. సింగిల్ డిజిట్‌లో ఉండి డిపాజిట్ బీజేపీ కోల్పోయింది. ఈ ఎన్నికల్లో బిజెపి కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయం ఫలించినట్టుగానే కనిపిస్తున్నది. ఆర్ఎస్ బ్రదర్స్ సమీకరణం బానే వర్కౌట్ అయినట్టు కనిపించింది. పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీనే ప్రత్యామ్నాయం అని ప్రజలు నిరూపించారు.ఎన్నికల ఫలితం వలన నిరాశ చెందము. మా పనిని ప్రధాన ప్రతిపక్షంగా చేసుకుంటూ పోతూనే ఉంటాం. ప్రజలతోనే ఉంటాం. ప్రజల కోసమే ఉంటాము. ప్రజల్లోనే ఉంటాం. తిరిగి కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసుకునేదాకా పోరాటం చేస్తూనే ఉంటాం.

# నేడు బీహార్.. రేపు బెంగాల్

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బిహార్‌లో స్వతహాగా బీజేపీ 92 స్థానాల్లో గెలిచిందన్నారు. ఇక బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీగా మారిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పని అయిపోయిందని.. ఇక ఆయన పబ్జి ఆడుకోవాలంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుపై మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో గెలిచింది ఎంఐఎం అభ్యర్థి అని చెప్పారు. తెలంగాణలో హిందూ సమాజం ఒక్కటి కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ లో బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష నేత ఎవరు అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రధాన ప్రతిపక్ష నేత ఎలా అవుతారంటూ కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ రాకపోయినా వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఖచ్చితంగా గెలుస్తుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. ఎన్డీయేకు బిహార్ ప్రజలు పట్టం కట్టారని టీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానానికి మాత్రమే పరిమితం అయ్యిందని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంఐఎం మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని సూచించారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోయిందన్నారు. హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి బీజేపీ రావడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజావంచన పాలనపై పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ శాసన సభ పక్షనేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల ఓట్లు చోరీ చేస్తుందని మండిపడ్డారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకోవాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి ఆయన హితవు పలికారు.

## ఇది భూకంపం వచ్చే ముందు
# వచ్చే అలర్ట్ లాంటిది

మొదటి పేజీ తరువాయి..

విలక్షణ తీర్పు ఇచ్చారు. పోలైన ఓట్లల్లో 51 శాతం ఓట్లు కాంగ్రెస్ కు, 38 శాతం బీఆరెస్ కు , 8 శాతం బీజేపీ ఓటు వేశారు. మా రెండేళ్ల పాలనను ప్రజలు నిశితంగా గమనించి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. నగరాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది. మన పాత్రలను, వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు విస్పష్టంగా తీర్పు ఇచ్చారు. ఇది బాధ్యత భావించి, నగరాన్ని విశ్వ నగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం.

మెట్రో విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్లు, మూసీ పునరుజ్జీవం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, గోదావరి జలాల తరలింపు లాంటి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలతో ప్రభుత్వంపై బీఆరెస్ విషం చిమ్మింది. ప్రధాన ప్రతిపక్షం అభివృద్ధికి సహకరించకపోగా ప్రతీ సందర్భంలో అవహేళన చేసే ప్రయత్నం చేసింది. హైడ్రా, మూసీ విషయంలో ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టుకోకుండా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారు. వీలయినంత మేరకు కేంద్రంలో అడ్డు తగులుతున్నారు. ఈ ఎన్నికల్లో కిషన్ రెడ్డినే అభ్యర్థిగా మారి పనిచేస్తే 17 వేల ఓట్లు వచ్చాయి. ఈ ఫలితాల తరువాతైనా కిషన్ రెడ్డి తన వ్యవహార శైలి మార్చుకోవాలి. ఇది భూకంపం వచ్చే ముందు వచ్చే అలర్ట్ లాంటిది. ఇకనైనా వ్యవహారశైలి మార్చుకోకపోతే భూకంపం వచ్చి కాలగర్భంలో కలిసిపోతారు. కిషన్ రెడ్డిగారు.. సచివాలయానికి మిమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్నా. కేంద్రం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులపై చర్చిద్దాం. కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ అనుమతులు, నిధులకు సంబంధించి సమీక్ష పెట్టి నివేదిక రూపంలో ఎంపీలకు ఇవ్వాలని ఉపముఖ్యమంత్రికి సూచన చేస్తున్నా.

హరీష్ రావు, కేటీఆర్ ఇద్దరికీ ఈ వేదికగా సూచన చేస్తున్నా. హరీష్ గారు.. మీ అసూయను తగ్గించుకోండి. కేటీఆర్ మీ అహంకారాన్ని తగ్గించుకోండి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. 65 అసెంబ్లీ స్థానాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో మాకు ఖచ్చితమైన మెజారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ లో 51 శాతం ఓట్లతో ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. బీఆరెస్, బీజేపీ ఓట్లు కలిపినా అన్ని ఓట్లు రాలేదు. ప్రజలు మీ అసూయను, అహంకారాన్ని గమనిస్తున్నారు. మీ ఇద్దరి నాయకత్వాన్ని ఎలా ఆమోదిస్తారని మీరు భావిస్తున్నారు?

సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్లు ఉంది.. రెండేళ్లు అభివృద్ధికి సహకరించండి. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయండి.. సమస్యలు ఉంటే ప్రశ్నించండి, ధర్నాలు చేయండి. మీ సోషల్ మీడియాలో మీరు చెప్పిందే రాస్తారు. అదే నిజమని మీరు భ్రమల్లోకి వెళితే ఎలా? వ్యాపార దృక్పథంతో కొన్ని మీడియా సంస్థలు తప్పుడు సమాచారం వ్యాపింపజేస్తున్నారు. కాంగ్రెస్ కు స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తున్నా కొన్ని ఛానళ్లు బీఆరెస్ హవా మొదలైందని వార్తలు వేశాయి. దయచేసి మీ విశ్వసనీయత కోల్పోకండి. మాపై మీకు వ్యతిరేకత ఉంటే ఇంకో రకంగా చూపించండి. ఈ ఫలితాలపై విశ్లేషణ చేయండి. అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరుగుతూ వస్తోంది. 2023 ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు కాంగ్రెస్ కు వచ్చాయి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 41 శాతం ఓట్లు కాంగ్రెస్ కు ఇచ్చారు. ఇప్పుడు 51 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చారు. కాంగ్రెస్ ఒక్కతాటిపై ఉన్నప్పుడు ఎవరి తాతలు దిగొచ్చినా కాంగ్రెస్‌ని ఓడించలేరు.

# ఫోరెన్సిక్ విభాగంలో 60 పోస్టులు

### నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలో 60 పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయింది. సైంటిఫిక్ ఆఫీసర్స్, సైంటిఫిక్ అసి స్టెంట్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 27 నుంచి డిసెంబరు 15 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. నోటిఫికేషన్ పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌లో చూడాలని అధికారులు తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## కాస్తుర్బా గాంధీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**

వలిగొండ, నవంబర్ 14(వార్తా వేదిక సూర్య): జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ - యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల - లోతుకుంట లో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దుర్గా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్. శిరీష హాజరయ్యారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాలలో, ఆటలు, పాటలలో ముందుంటు అన్ని విషయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థుల చేత కవిత్వాలు, పాటలు, తదితర అంశాలపై చర్చిస్తూ, ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గెలుపుకు నిదర్శనం...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల, నవంబర్ 13 (వార్తా వేదిక సూర్య ): కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలను కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు ,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కార్గిల్



చౌరస్తా వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వెంకటేశ్వర దేవాలయం వద్ద గల నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉప ఎన్నికల్లో గడపగడపకు తీసుకెళ్లడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన జూబ్లీహిల్స్ ప్రజలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను 24 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ధంతాలపల్లి నవంబర్ 14 (వార్త వేదిక సూర్య): మహబూబాబాద్ జిల్లాదంతాలపల్లి మండలంలోనిస్థానిక అక్షర హై స్కూల్ లో బాలల దినోత్సవ నా భూతో నా భవిష్యత్ అన్న విధంగా కనుల పండుగగా జరిగాయి ఈ కార్యక్రమంలో మొదటగా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు.దీనిలో భాగంగా డీ ఈ ఓగా సనా మండల




విద్యాశాఖాధికారిగా వర్ష,ప్రిన్సిపాల్గా అక్షిత వైస్ ప్రిన్సిపాల్గా శ్రీహన్సీ బాధ్య తలు స్వీకరించారు. అనంతరం కార్యక్రమంలో అక్షర హై స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సింగారపు యాకయ్య మాట్లాడుతూ నెహ్రు జీవితం ఎంతో ఆదర్శ మైంది అని పేర్కొన్నారు జీవితం లో ఉన్నత స్థాయి కి ఎదగాలంటే ఎంతో కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యనిని ఉపాధ్యయులు గా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ తిరునగరిశ్రీధర్, భవాని, పిడి అనిల్,అరుణ మరియు ఉపాధ్యనిని,ఉపాధ్యయులు ఇక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ విజయంతో బీసీలలో పెరిగిన ఆదరణ..

మోత్కూరు : నవంబర్ 14(వార్తా వేదిక సూర్య): జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ విజయం పట్ల రాష్ట్రంలో బీసీలు ఆదరణ పెరుగుతుందని. బీసీ జేఏసీ మండల నాయకులు అవిశెట్టి అవిలిమల్లు అన్నారు శుక్రవారం నాడు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని , లేనియెడల



ఆయా పార్టీలకు బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి జేఏసీ నాయకులు కలిమెల నర్సయ్య , సుధగాని యాదగిరి ,ఎడ్ల నరేష్, మెంట నగేష్ బీసు మధు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి వేడుకలు

**చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పన్నాల అంజిరెడ్డి**



కోరుట్ల, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): భారత దేశ మొదటి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శు క్రవారం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమారలు వేసి నివాళులర్పించారు అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ 14 నవంబర్ 1889 ప్రయాగ్ రాజ్ లో జన్మించారని భారత దేశ తొలి ప్రధాని భారత స్వాతంత్ర పోరాట నాయకులు పండిత్ జీగా ప్రాచుర్యం పొందిన ఈయన రచయిత పండితుడు చరిత్రకారుడు కూడా భారత రాజకీయాలలో శక్తివంతమైన నెహ్రూ గాంధీ కుటుంబానికి ఈయనే మూల పురుషుడని అన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత నెహ్రూ విమర్శకుల ప్రశంసలు పొంది ట్రిస్ట్ విత్ డెస్టిని ప్రసంగం చేశారు ఆయన భారత దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారత జెండాను ఎగరవేశారు 1950 జనవరి 26న భారతదేశ కామన్వెల్త్ దేశాలలో గణతంత్ర రాజ్యాంగం మారినప్పుడు నెహ్రూ భారత దేశ గణతంత్ర రాజ్యానికి మొదట ప్రధానమంత్రి అయ్యారు ఆయన ప్రతిష్టాత్మకమైన ఆర్థిక సామాజిక రాజకీయ సంస్కరణల కార్యక్రమాన్ని ప్రారం భించారు నెహ్రు బహుళ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించారు విదేశాంగ వ్యవహారాల్లో ఆయన నామ్ అసైన్డ్ మూవ్ వెంట్ స్థాపనకు నాయకత్వం వహించారని ఇది శీతల యుద్ధం యొక్క రెండవ ప్రధాన సైతాంతిక కూటములలో ప్రభుత్వాన్ని కోరుకొని దేశాల సమూహం నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెస్ జాతీయ రాష్ట్ర స్థాయి రాజకీయాల్లో ఆధిపత్యం చెలాయించిందని 1951 1957 1962 లో ఎన్నికలలో గెలిచింది ఆయన 1964 లో గుండెపోటుతో పదవిలో ఉన్నప్పుడు మరణించారు.

ఆయన పుట్టిన రోజును భారతదేశంలో బాలల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు

ఈ కార్యక్రమంలో పన్నాల అంజిరెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, శ్రీరాముల అమరేందర్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి, మరిపెల్లి జనార్దన్, ఏనుగు రకేష్ రెడ్డి, ఎండీ రహీం, నవీన్ రెడ్డి, రసూల్, అనంత్ రెడ్డి, పల్లపు అశోక్, తొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- **జగిత్యాలజిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
- **ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి**
- **కోరుట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి, సురేష్ బాబు**
- **కోరుట్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఎం, చిరంజీవి**

కోరుట్ల, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):

ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.

ప్రతి పట్టణం, ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను శుక్రవారం రోజు ఎస్పీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా గా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ....

"ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని. ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది అన్నారు. సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడం లో ఆలస్యం జరిగేది, కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతోంది" అని అన్నారు. ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురి, శుక్రవారం రోజున కోరుట్ల లో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే




గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు.

"కెమెరాలు పోలీసుల 'మూడో నేత్రం'. ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.

ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా



ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు. కొత్తగా కోరుట్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహక రించిన స్థానిక డాక్టర్లు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. "ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినందనీయం. ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం, స్థానిక డాక్టర్లు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

# నేటి బాలలే భావి భారత పౌరులు

**స్కూల్ బస్సు స్థలంలో చాచా నెహ్రూకు నివాళులర్పించిన చిన్నారులు.**

**యాదాద్రి జిల్లా జై గౌడ్ నాయకులు బత్తిని మహేష్ గౌడ్**

సుద్దాల, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): సుద్దాలలో పిల్లలకు చాక్లెట్లు పంచుతూ ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీని భారతదేశంలో బాలల దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటారు. భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ఈ పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అందులో సుద్దాల గ్రామంలో స్కూల్ కి వెళ్ళే ముందు బస్సు స్థలంలో బత్తిని మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్నారులు పండిట్ నెహ్రూ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ...?చాచా నెహ్రూ... చిన్నారుల ఆరాధ్యుడని, పండిట్ నెహ్రూకు పిల్లలంటే అపారమైన ప్రేమ, ఆప్యాయత ఉండేవని, పిల్లలు ఆయనను ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారని ఆయన చిన్నారులకు సూచించారు. వారి అమాయకత్వం, స్వచ్ఛమైన మనసు అంటే ఆయనకు ఎంతో ఇష్టమని, అందుకే ఆయన తన పుట్టినరోజును దేశంలోని బాలలందరికీ అంకితం చేశారన్నారు. పిల్లలు జాతి సంపద, భావి భారత పౌరులని నెహ్రూ తరచూ చెబుతుండేవారని ఆయన గుర్తు చేశారు. బాలల దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే చిన్నారుల హక్కులు, సంక్షేమం, విద్య, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుందన్నారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడం, ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించడం, లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించడం వంటి అంశాలపై ఈ రోజున ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున చిన్నారులందరూ తమ




హక్కులను తెలుసుకుని, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని, దేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించాలన్నారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు అందజేసి బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు యమగాని వెంకటేష్ గౌడ్,నర్సయ్య,నర్సిరెడ్డి,కొండల్ రెడ్డి,నవిన్ , తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవము



కోరుట్ల, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్టుపల్లి రెవిన్యూ డివిజన్ ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామం డబ్బా ప్రభుత్వ పాఠశాల లోశుక్రవారం రోజు ఘనంగా బాలల దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల లో ఉదయం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విద్యార్థులు స్వయం పరిపాలన సెల్ఫ్ గవర్నమెంట్ డే విద్యార్థులే ఉపాధ్యాయులు గా సాంస్కృతిక కార్యక్రమం లు ఆట-పాటలు ఆనందం ఉత్సాహం తో నిర్వహించారు . ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల కు బహుమతిలు అందజేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి లింగంపల్లి లక్ష్మి ఉపాధ్యాయులు మండలోజు అశోక్ అల్లకట్టు సత్యనారాయణ చిలుముల రాజేష్ ఆడెపు నరేష్, అల్లాడి హరి ప్రసాద్ , బొల్లు శంకర్, గైని జ్యోతి,వేముల మౌనిక తల్లి దండ్రులు వడ్డేపల్లి ప్రవీణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): జూబ్లీహిల్స్లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చివరస్త వద్ద పార్టీ శ్రేణులు



సంబరాలు జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు భారీగా చేరి టపాసులు కాలుస్తూ, పరస్పరం స్వీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు

# గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక కుంటుపడిన అభివృద్ధి..

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే**

**పాలకులు మారిన ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు**

**మాటూరి బాలరాజు గౌడ్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

మోటకొండూరు, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపులో భాగంగా మోట కొండూరు మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఇంటింటికి గ్రామీణ కుటుంబ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ పాల్గొని గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోగ్రామీణ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో అనేక రకాలుగా అన్ని వర్గాల ప్రజల సమస్యలు నెలకొన్నాయని పాలకులు మారుతున్నారు తప్ప ప్రజల బ్రతుకులు మారడం లేదని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక అభివృద్ధి మొత్తం కుంటుపడిందని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదని అన్నారు ప్రజలకు కావాల్సింది గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని గ్రామంలో మొత్తం పూర్తిస్థాయిలో అండర్ డ్రైనేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు డంపింగ్ యార్డ్ ను పూర్తిస్థాయిలో కొనసాగించాలని గ్రామంలో ప్రజల వద్ద సేకరించిన చెత్తను ప్రైవేటు భూములలో పోయరాదని నూతనంగా నిర్మించిన వైకుంఠధామం స్మశాన వాటికను వెంటనే ప్రారంభించాలని అన్నారుఈ సర్వే ద్వారా గ్రామంలో ప్రజల వద్ద అనేకమైనటువంటి సమస్యలు మా దృష్టికి వస్తున్నాయని భవిష్యత్తులో ఈ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ నాయకత్వం



పనిచేస్తుందని తెలిపారు.

ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు శాఖ కార్యదర్శి కొల్లూరి రమేష్ నగేష్ శ్రీహరి నాగరాజు రమేష్ గ్రామ ప్రజలు గాజుల జ్యోతి మారబోయిన సత్య లక్ష్మి గాజుల బాలమని కొల్లూరు జ్యోతి గాదెగాని అండాలు అచ్చమ్మ మౌనిక బాలమణి బాలమ్మ లక్ష్మి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్



**యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** విశ్వహిందూ పరిషత్ యాదాద్రి భువనగిరి జిల్లా సమావేశం స్థానిక బ్రాహ్మణవాడలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శిగా ఈసానందును ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడేపల్లి మోహన్ రావు విచ్చేశారు. జిల్లా అధ్యక్షులు పోత్నక్ రాఘవేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేడేపల్లి మోహన్ రావు మాట్లాడుతూ గ్రామ గ్రామాన విశ్వహిందూ పరిషత్ ను బలోపేతం చేయాలని అన్ని దేవాలయాల్లో సత్సంగాలు నిర్వహించాలని దేవాలయం కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హిందూ సమాజం 1000 ఏళ్లుగా దాడులను ఎదుర్కొంటూ అజెయంగా నిలుస్తుంది అంటే దైవం మనకు అండగా ఉంది అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి భవిష్యత్తుపై దృష్టి సారించాలని బజరంగ్దళ్ నషా ముక్త్ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ యాదాద్రి జిల్లా కార్యదర్శిగా గీస ఆనంద్, సహకార్యదర్శిగా భువనగిరి అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా సుక్కల శ్రీశైలం యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మ, మరియు బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ గా బింగి భరత్, జిల్లా సహ గోరక్ష ప్రముఖ్ గా కూర వెంకటేష్, విశ్వహిందూ పరిషత్ యాదాద్రి ప్రఖండ కార్యదర్శిగా దూశెట్టి పవన్, బజరంగ్దళ్ భువనగిరి నగర సంయోజక్‌గా జడల అక్షయ్,సహసంయోజక్‌గా విక్రమ్, దుర్గా వాహిని భువనగిరి నగర సంయోజకగా కోల ప్రణీత గార్లను నియామకం చేశారు.

ఈ కార్యక్రమంలో మాతృ శక్తి తెలంగాణ రాష్ట్ర సహ సంయోజక్ సిద్ది శ్రీవాణి, విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున, సహకారదర్శి గరిశ శేఖర్, బురుగు సంతోష్ రెడ్డి ఉపాధ్యక్షులు అనంతరెడ్డి సత్సంగ్ ప్రముఖ్ పెదగాని శ్రీనివాస్, అర్చక పురోహిత ప్రముఖ్ ఆకుల అనిల్ విశేష సంపర్క ప్రముఖ్ దొమ్మాటి ప్రసాద్, విహెచ్పి భువనగిరి పట్టణ అధ్యక్షులు కందికొండ సహదేవ్, మాతృ శక్తి జిల్లా సంయోజక బొక్క అరుణ, జ్యోతి, వైజయంతి బజరంగ్దళ్ల జిల్లా కో కన్వీనర్ గోగు రవిజ గోరక్ష ప్రముఖ్ నమిలి నవీన్, విశ్వహిందూ పరిషత్ భువనగిరి మండల కార్యదర్శి రెడ్డబోయిన బాలరాజు, భువనగిరి ప్రఖండ పూర్తి సమయ కార్యకర్త పూస శ్రీనివాస్, పోత్నాక్ హేతిష్, తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

**మోటకొండూరు /వార్త వేధిక సూర్య :** మోటకొండూరు మండలం యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివరాత్రి మత్స్యగిరి ఆధ్వర్యంలో, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకుని కాటేపల్లి గ్రామ ప్రధాన రహదారి లో చౌరస్తా వద్ద విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రామ్ రెడ్డి గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు గంధంమల్ల నరసింహ వల్లాల భీమేష్ అనంతుల సతీష్ రెడ్డి మాజీ డైరెక్టర్ పచ్చిమట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లపు కుమార్ ఎమ్మె కృష్ణ పచ్చిమట్ల రమేష్ పచ్చిమట్ల విష్ణు . బాబు యూత్ కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల రాజు మేకల మహిపాల్ ఇమ్మడి నవీన్ వల్లాల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు శుక్రవారంనాడు అట్టహాసంగా ప్రారంభమైనాయి. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి జాతీయ పతాకావిష్కరణ చేసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి. తెలంగాణ తల్లి చిత్రపటానికి. పూలమాల వేసి వారోత్సవాలు ప్రారంభించారు. అనంతరం జరిగిన వారోత్సవాల ప్రారంభ సమావేశానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు హాజరైనారు. సమావేశ ప్రారంభానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి. గ్రంధాలయ పితామహులు .రంగనాథన్ చిత్రపటానికి. పూలమాలంకరణ చేసినారు

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు గ్రూప్స్ కి సంబంధించిన పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచించారు . అదేవిధంగా గ్రంధాలయానికి రావాల్సిన సెస్ బకాయిలు చెల్లించుటకు జిల్లాలోని మున్సిపాలిటీలకు గ్రామపంచాయతీలకు తగిన ఆదేశములు ఇస్తానని తెలిపినారు. అదేవిధంగా రూ.100/






చెల్లించి గ్రంథాలయంలో సభ్యులుగా చేరినారు

ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి సుధీర్ అతిథులుగా పోలిశెట్టి అనిల్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాటూరి బాలేశ్వర, జంపాల అంజయ్య, కరిపే నరసింహారావు, అక్కినేనిపల్లి నరసింహారావు, పి శంకర్ రెడ్డి, బట్టు రామచంద్రయ్య సల్లావుద్దీన్, కైరం కొండ వెంకటేష్ వడిచెర్ల కృష్ణ యాదవ్, ఎండి మజార్, చల్ల గురుగుల రఘుబాబు గుర్రాల శ్రీనివాసరావ, మంగ ప్రవీణ్ పిట్టల బాలరాజు, కొల్లూరు రాజు నాగారం శంకర్, బర్రె నరేష్, ఎండి.ఉజయర్, సాయి. పాల్గొన్నారు

ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రంధాలయ ఉద్యోగులు రీడర్స్ భగయత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఈకార్యక్రమంలో అతిధులందరిని శాలువతో సన్మానించనైనది.

## డోన్ బోస్కో హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**రామన్నపేట: నవంబర్ 14(వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలోని డోన్ బోస్కో హైస్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు .కరెస్పాండెంట్ పీజీవి చిట్టిబాబు మాట్లాడుతూ చిన్నారులు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని




అన్నారు. ప్రతి చిన్నారి కల సహకారం కావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏడి పి జనార్దన్ రావు, స్కూల్ టీచర్స్ అనిల్ కుమార్, నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్ ,హీన, విజయలక్ష్మి, హిరన్మయి, మత్స్యగిరి, సుజాత, శ్రీకాంత్ ,జోజప్ప, సునీత, వెంకట్ కాంబ్లే, మహాలక్ష్మి, సుమ ,జువేరియా, మాధవి, విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని ,రేష్మ , అజీనా, సౌమ్య, వెంకన్న, లింగస్వామి, శ్రీరామ్, నర్సయ్య,లక్ష్మి , సబిత , అండాలు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చాచా నెహ్రూ బాటలో విద్యార్థులు ఎదగాలి

**మోత్కూరు, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** కులమతాల కొట్లాటలతో, సామాజిక రుగ్మతలతో, సెల్ ఫోన్‌లతో బానిసత్వంతో, మగ్గిపోతున్న ఈ సమాజాన్ని బాగు చేయటానికి మళ్లీ పుట్టిన చాచా నెహ్రూ అనే సందేశంతో, బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు మండలంలోని పాలడుగు" మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించారు. చాచా నెహ్రూ మళ్ళీ పుడితే అనే నృత్య రూపకం పలువురిని ఆకర్షించింది. అనంతరం బాలల దినోత్సవం



తల్లిదండ్రుల సమావేశంలో ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ చాచా నెహ్రూ గారి బాటలో విద్యార్థులను నడిపించడానికి, శాంతి సహనం అలవార్చు కోవడానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు . సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..

ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు వేంకటగిరి,రాములు,, ప్రశాంతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..



## ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

**- ఆర్డీవో కృష్ణారెడ్డి**

**మోత్కూరు: నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూకాలు వేసిన వెంటనే మిల్లులకు తరలించాలని భువనగిరి ఆర్డీవో ఎం కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం కలిగిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని, రవణ పరంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తహాశీల్దార్ "ను ఆదేశించారు. ఐకెపి సెంటర్ కు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ధాన్యాన్ని కొనుగోలు పరిస్థితిని పరిశీలించి, వీలైతే ఏప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు.. వర్షాలు తగ్గిన నేపథ్యంలో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వ అందిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి జ్యోతి. ఆర్ ఐ. సుమన్, వి.బి.కే బండి మానస తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవీన్ యాదవ్ గెలుపు పట్ల బి.ఆర్.ఎస్.ఎస్.హర్షం...

**మోత్కూరు: నవంబర్ 14 (వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వల్లాల నవీన్ యాదవ్ గెలుపు పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి ( బి. ఆర్.ఎస్.ఎస్. మండల కమిటీ ఆధ్వర్యంలో) నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో




అత్యధికంగా ఉన్న బీసీలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ కులానికి చెందిన నవీన్ యాదవ్ సీటు కేటాయించడంతో నేడు బీసీలంతా ఒక్కటై నవీన్ యాదవ్ ను సునాయాసంగా గెలిపించుకున్నారని తెలిపారు. రానున్న ఏ ఎన్నికలు వచ్చినా ఎస్సీ ఎస్టీ బీసీలంతా ఒకటై రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోబుల రమేష్ నేత, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, ఎడ్ల నరేష్,, వెంట నగేష్ ఎర్రవెల్లి నాగేశ్వర్, పి. నర్సింహ్మా అల్లె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## సరస్వతి విద్యాలయం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

**ఆత్మకూరు (ఎం), నవంబర్ 14 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సరస్వతీ విద్యాలయం పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరల్ల్ డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తొర్రవిష్ణు మాట్లాడుతూ చదువుతోపాటు పెద్దలపట్ల వినయంగా నడుచుకోవాలని చిన్నారులకు చెప్పారు నేటి బాలలే రేపటి పౌరులని దేశ అభివృద్ధి నేటి బాలలపై ఆధారపడి ఉందని అన్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నరసయ్య మాట్లాడుతూ లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనదని నెహ్రూ యొక్క సూక్తులను పిల్లలకు విద్య యొక్క గొప్పతనాన్ని తెలియచేశారు. ప్రతి ఒక్క చిన్నారులు జీవితంలో గొప్పగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని పిల్లలకు బోధించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య ,చెరుకు విష్ణు, సుధాకర్, యాసిన్ ,లలిత, సంతోష, మహేశ్వరి ,సంధ్య, మాధవి ,కృష్ణవేణి, గంగ, లక్ష్మి ,రేణుక ,లావణ్య లు పాల్గొన్నారు.



## చేనేత పట్ల పాలకుల వైఫల్యాలను నిరసిస్తూ, కమీషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలి

**మోత్కూరు (గుండాల):** నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య ) చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఈనెల 20న హైదరాబాద్ లోని నాంపల్లిలో చేనేత కమీ షనర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాకు ప్రతి చేనేత కార్మికుడు కదలి రావాలని చేనేత కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు పిలుపునిచ్చారు.

శుక్రవారం నాడు. గుండాల మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనంలో ఈ ధర్నాకు సంబందించిన కరపత్రాలను చేనేత కార్మికులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ రక్షణ, కార్మికుల సంక్షేమాన్ని, ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర పాలకులు విస్మరిస్తున్నాయని విమర్శించారు.ఎంతో నైపుణ్యం ప్రతిభ కలిగిన వస్త్రాలను తయారు చేసిన చేనేత కార్మికులు దేశంలోనే కాక, విదేశీ ప్రతినిధుల ప్రముఖుల ప్రశంసలు పొంది ఎన్నో అవార్డులు అందుకున్న చరిత్ర మన చేనేత కార్మికులకు, చేనేత పరిశ్రమకు ఉందని, కాని చేనేత పట్ల పాలకుల నిర్లక్ష్యం, వైఫల్యాల వల్ల చేనేత రంగం పూర్తిగా నిర్వీర్యమైందనన్నారు చేనేత సహకార వ్యవస్థ కుప్ప కూలి, నేసిన బట్టలు అమ్మకాలు లేక పొద్ధంత పనిచేసిన పూట గడవక అప్పులపాలై ఆర్థిక ఇబ్బంధులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు పని కల్పించే విధంగా సహకార వ్యవస్థను పునరుద్దరించి, వెంటనే చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫి, నేతన్న భరోసా, అమలు చేస్తూ, నేతన్న బీమా, త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వ చెల్లింపులు జాప్యం లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 న జరిగే కమీషనర్ కార్యాలయం ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రతి చేనేత కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు దునుక ఉప్పలయ్య గారు, బొల్లం యాదగిరి, సుంచు సత్తయ్య, కోమటి రామచంద్రం, నోముల అంజనేయులు, దునుక సత్యనారాయణ, దొర్ణం రమేష్, దొర్ణం గోపాల్, చిందం ఉప్పలమ్మ, శ్రీపతి లక్ష్మినారాయణ, బొల్లం నర్సయ్య, కూరపాటి లక్ష్మిబాయ్, సుమతమ్మ, నర్సమ్మ, అనబత్తుల మార్కొండేయ తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లల్ని బడిలో ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎంఈఓ.

**మోత్కూరు, నవంబర్ 14 ( వార్త వేదిక సూర్య):** బడి ఈడు పిల్లలను బడిలో ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి (ఎంఈఓ) తీపి రెడ్డి గోపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం నాడు బాలల దినోత్సవం సందర్భంగా స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యంలో పిల్లలపై జరుగుతున్న అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురి మేటి యాదయ్య మాట్లాడుతూ బాల్యం పిల్లల హక్కు అనీ... బాలల హక్కులు పరిరక్షింప బడాలంటే. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన తమ దృష్టికి రావాలని అన్నారు. .అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి .వెంకటయ్య,, మర్రి జయశ్రీ, రాంబాబు, తొర్ర ఉప్పలయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






## బీహార్ ఎన్నికలలో ఎన్డీయే ఘనవిజయం జనగామలో బిజెపి నాయకులు సంబరాలు

**బీజేపీ విజయోత్సవ సంబరాలు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు.**

**బాణసంచా కాల్చి సంబరాలు చేసుకుంటున్న బీజేపీ శ్రేణులు.**

జనగామంద, వార్తవేదిక సూర్య నవంబర్ 14: జనగామ టౌన్ బీజేపీ నాయకులు సురోజు హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈరోజు జనగామ చౌరస్తా దగ్గర బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించిన సాధించిన సందర్భంగా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంచుకున్నారు. ఈ సందర్భంగా సురోజు హరిప్రసాద్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో ప్రజల అద్భుత తీర్పు మూడ్ ఆఫ్ ది నేషన్ కు ప్రతిబింబం. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ గారు సమర్థ నాయకత్వం, ఎన్డీయే పట్ల నిరంతరం పెరుగుతున్న ప్రజాదరణకు బీహార్ తీర్పు అద్దం పడుతుందని. అభివృద్ధి, సంక్షేమంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోదీ గారికే తమ మద్దతు అని బీహార్ ప్రజలు మరోసారి స్పష్టం చేశారు. అని తెలియజేశారు అదేవిధంగా తెలంగాణలో కూడా రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ప్రజల మద్దతుతో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో , గూడ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి**

ఎల్ బి నగర్, నవంబర్ 14(వార్త వేదిక సూర్య): బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ నందు నివాసం ఉండే చెరుకు శ్రీనివాసులు కడుపునొప్పికి సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి గారిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను



ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. దానికి గాను వారికి 1,15,000(ఒక లక్ష పదిహేను వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. బాధిత కుమారుడు పవన్ తేజ గారికి ఎల్.ఓ.సీ. చెక్కు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి అందజేశారు.

ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ ఉన్న ఎరువుల దుకాణాలలో రైతులు విత్తనాలు తీసుకోవాలి

మోత్కూరు: నవంబర్ 14 (వార్త వేదిక సూర్య) యాసంగి వరి పంటలకు రైతులందరూ విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ల వద్దనే తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ. ఓ.) వి.కీర్తి కోరారు. శుక్రవారం నాడు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ



యూరియా, విత్తనాలు తీసుకునేటప్పుడు రసీదు తప్పకుండా తీసుకోవడమే కాకుండా పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రతగా ఉంచుకుంటే ఏదైనా నకిలీ వస్తువులు అమ్మినట్లయితే వారిపై చర్యలు తీసుకునే ఆవకాశం ఉంటుందన్నారు.

బయట నుంచి వచ్చిన అపరిచిత వ్యక్తులు అమ్మే విత్తనాలను, అడుగుమందులను, పురుగుమందులను తీసుకొని మోసపోవద్దని రైతులకు సూచించారు విత్తనం మొలకెత్తని యెడల రసీదు లేని విత్తనాలతో మోసపోయిన రైతులను ఏ విధంగా ప్రభుత్వం ఆదుకోనే పరిస్థితి లేదన్నారు.

దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించినారు



## బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ ఘన విజయం : మోత్కూరులో భాజపా సంబరాల

మోత్కూరు, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): బీహార్ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడం పట్ల బాజాప పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..

బీహార్ ఎన్నికలలో ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి పథకాలకు, సుస్థిర పరిపాలన , ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఆకర్షితులై స్పష్టమైన మద్దతు ఇచ్చారన్నారు.

మోదీ 'సబ్కా సాథ్ – సబ్కా వికాస్' సిద్ధాంతం దేశ ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది అని పేర్కొన్నారు...

దేశాన్ని శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ గారు చేస్తున్న కృషికి బీహార్ ప్రజలు



స్పష్టమైన తీర్పు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఈ బీహార్ ఫలితంగా దేశ వ్యాప్తంగా మరోసారి ఎన్డీఏ పట్ల నమ్మకాన్ని బలపరుస్తోంది." అని పేర్కొన్నారు..

ఎన్డీఏ ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని ప్రశంసిస్తూ, ఈ విజయం రానున్న ఎన్నికలలో కీలక ప్రభావాన్ని చూపుతుందని. పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొనతం నాగార్జున రెడ్డి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులా రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, ప్రధాన కార్యదర్శులు అన్నెపు సత్యనారాయణ జినుకల దశరథ, ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్ ,మరాటి విజయలక్ష్మి ,కార్యదర్శులు తీగల శ్రీధర్ గౌడ్ , ముత్తినేని తిరుమలేష్, పట్టణ నాయకులు సజ్జన మనోహర్ ,మురారి శెట్టి అనిల్,, చిందం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

హైదరాబాద్,నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): చేనేత అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కోరారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం నాయకులతో కలిసి చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య ను హైదరాబాదులోని కార్యాలయంలో కలిసి వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనరసయ్యతో కలిసి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ...

రాష్ట్రంలో సుమారు లక్ష కుటుంబాలు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, సంక్షోభంలో కోరుకపోయిన చేనేత రంగాన్ని గట్టు ఎక్కించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలను, ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.1 లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్టు 14 నెలల క్రితం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రకటించారని, రూ. 33 కోట్లు రుణమాఫీ కోసం విడుదల చేస్తున్నామని ఆయన వెల్లడించారని గుర్తు చేశారు. చేనేత కార్మికుల రుణ బకాయిల వివరాలన్నీ ప్రభుత్వం వద్ద సిద్ధంగా ఉన్నందున సరిపడినన్ని నిధులను విడుదల చేసి రైతన్నల మాదిరిగా నేతన్నలను రుణ విముక్తులను చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 527 చేనేత సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. టెస్కో కొనుగోలు చేసిన వస్త్రాలకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో వడ్డీల భారం పెరిగి చేనేత సహకార సంఘాలు అప్పుల్లో కూరుకపోయాయని, వడ్డీల భారం పెరిగి చాలా చేనేత సంఘాలు మూతపడడంతో కార్మికులకు ఉపాధి దొరకని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. చేనేత సహకార సంఘాల రుణాలన్నింటినీ మాఫీ చేసి, బ్యాంకుల ద్వారా కొత్తగా



రుణ సహాయం అందించి, మూతబడిన సంఘాలన్నింటినీ తెరిపించాలని కోరారు.

సహకార చట్టం ప్రకారం చేనేత సహకార సంఘాలకు 2013లో ఎన్నికల నిర్వహించారని, 2018 తో వాటి కాలపరిమితి ముగిసినా ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. చేనేత సహకార సంఘాల సమాఖ్య "టెస్కో" కు సైతం పాలకవర్గం లేనందున చేనేతల సంక్షేమం పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసి ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం "నేతన్నకు భరోసా" పథకంలో జియో టాగ్ మగ్గం వేసే చేనేత కార్మికుడికి ఏడాదికి రూ. 18,000, ఒక అనుబంధ కార్మికుడికి రూ. 6000 చొప్పున మంజూరు చేస్తామని ప్రకటించిందని, ఆ పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాల సమాఖ్య టెస్కో నిర్వహణ బాధ్యతలు, ఉద్యోగుల జీతభత్యాలను ప్రభుత్వమే చెల్లించాలని, సహకార సంఘాల పై భారం వెయ్యకూడదని విజ్ఞప్తి చేశారు. చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసి ఈ వృత్తిపై ఆధారపడిన లక్ష మందికి ఏడాది పొడవునా చేతినిండా పని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, చేనేత గ్రామాల్లో డిజైన్లు, రంగుల అద్దకం పై శిక్షణ శిబిరాలు నిర్వహించాలని,

మగ్గాలపై నేసిన వస్త్రాలను కొనుగోలు చేసే ప్రజలకు ప్రభుత్వం 30% డిస్కౌంట్ ఇవ్వాలని, గుంత మగ్గం స్థానంలో ఫ్రేమ్ మగ్గాలు, ఆధునిక పరికరాలు ఉచితంగా పంపిణీ చేయాలని, ఇందిరమ్మ పథకంలో చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు మంజూరు చేయాలని, చేనేత వస్త్రాలపై "0" జీఎస్టిని అమలు చేయించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

తాము చేసిన విజ్ఞప్తికి చేనేత జౌళి, శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్ స్పందించారని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారని సత్యం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాషికంటి లక్ష్మీ నరసయ్య, గౌరవాధ్యక్షుడు వెంకట్ రాములు, అధ్యక్షుడు పెండెం సర్వేశ్వర్, నాయకులు జల్దీ రాములు, కస్తూరి బిక్షపతి, కర్నాటి మారయ్య, సురపల్లి జనార్ధన్, దుడుక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం...

**కోరుట్లలో టపాసులు పేల్చే సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు...**

కోరుట్ల, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సమీప భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత పై 24 వేల 658 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంపై కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం జరిగిందన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇలానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో పన్నాల అంజిరెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, శ్రీరాముల అమరేందర్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి AR అక్బర్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి, మరిపెల్లి జనార్దన్, ఏనుగు రకేష్ రెడ్డి, ఎండీ రహీం, పసుల కృష్ణ ప్రసాద్, నవీన్ రెడ్డి, రసూల్, అనంత్ రెడ్డి, పల్లపు అశోక్, అయిండ్ల గణేష్, మోహన్ రెడ్డి, తొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

మోత్కూరు: నవంబర్ 14 (వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం పట్ల శుక్రవారం నాడు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బాలసంచ కాల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి గత 22 నెలలలో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 25 వేల ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ విజయం సాధించారని చెప్పారు. రానున్న ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ సమీర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శులు కారుపోతుల వెంకన్న, మందుల సురేష్, పట్టణ వర్కింగ్ మాజీ



అధ్యక్షులు గుండు శ్రీను నేత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెంట సురేష్, మాజీ అధ్యక్షులు మెంట నగేష్, ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ బందెల రవి , మహిళ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ , మాజీ ఎంపీటీసీ కురుమిళ్ళ ప్రమీల, నాయకులు పల్లె బిక్షం, తొంట యాదగిరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలలో చైతన్యం తీసుకువచ్చిన నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ రాష్ట్రానికి మలుపు

మోత్కూరు,నవంబర్ 14 (వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వల్లాల నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నట్టువంటి బీసీ సమాజానికి రానున్న ఎన్నికల్లో కీలక మలుపు తిరుగుతుందని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగ సోము యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 70 శాతం పైగా ఉన్న బీసీలు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన బీసీలు ఇంకా పేదరికం, ఆకలి ,నిరుద్యోగం



నయవంచన, దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎన్నికల వచ్చినప్పుడు బీసీలను అన్ని రాజకీయ పార్టీలు జెండాలు మోయించు కుంటూ జిందాబాద్‌లు కొట్టించుకుంటారనే తప్ప రాజకీయంగా ఎదగనీవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలంతా ఏ పార్టీలో ఉన్న ఐక్యతగా ఉండి రానున్న ఏ ఎన్నికలు వచ్చినా జనరల్ స్థానాలలో పోటీచేసి తమ అభ్యర్థులకే మద్దతు తెలిపి రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఘన విజయం సాధించిన నవీన్ యాదవ్ కు సోము యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

## బీహార్‌లో బిజెపి జయకేతనం

కోరుట్ల నవంబర్ 14 ( వార్తా వేదిక సూర్య): బీహార్ రాష్ట్ర ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగాశుక్రవారం రోజున కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ సూచనల మేరకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి



బాబు పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్, చేట్లపెల్లి సాగర్ జిల్లా నాయకులు సుదవేణి మహేష్, చిరుమల ధనంజయ్, మాడవీలు నరేష్, పోతుగంటి శ్రీనివాస్, అక్కినపల్లి వెంకటరమణ, గిన్నెల శ్రీకాంత్, తోట రాజేష్ ఒళ్లోజి నగేష్, సడిగే మహేష్, ఉప్పులూటి రాఘవులు, ఎల్లాల నారాయణరెడ్డి, ముల్క ఆంజనేయులు, దామ శ్రావణ్ తదితల ప్రశాంత్ పాతర్ల శంకర్ గోనే సాయి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): చింతపల్లి మండల పరిధిలోని గొడకోండ్ల గ్రామానికి చెందిన మద్దెల జ్యోతి, రాజు గౌడ్ పిల్లలు వైష్ణవి,మురళి, శివ గార్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఎస్ వి ఆర్ పంక్షన్ హాల్‌లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై**



**చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మద్దెల ఎట్టయ్య గౌడ్,మోగుతాల దుర్గయ్య గౌడ్, మోతిరాం, మామిడి మల్లెష్, జైపాల్ నాయక్,రవి తదితరులు పాల్గొన్నారు**

# వరి ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం**

**చండూరు, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** వరి ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించి, మద్దతు ధర పొందాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం చండూరు మండల పరిధిలోని కొండాపురంగ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల ధాన్యం వడ్ల కొనుగోలు కేంద్రాల్లో పోశారనీ, అయితే నేటికీ ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు ప్రారంభించకపోవడం రైతాంగాన్ని తీవ్రంగా నిరాశపరుస్తోందనిఅన్నారు.

రైస్ మిల్లుల కేటాయింపు ఇప్పటికీ జరగలేదని, రైతులు మాచర్ వచ్చినప్పటికీ ధాన్యం కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో రైతులు నేరుగా రైస్ మిల్లులకు ధాన్యం ఇచ్చే పరిస్థితి ఏర్పడి, క్వింటాలుకు రూ.1600–1800 మాత్రమే ఇస్తూ



మధ్యవర్తులు దోపిడీ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొండాపురం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో వారం రోజులు కావస్తున్నా వరిధాన్యం కొనుగోలు చేయలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఇప్పటికే పత్తి పంట నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పెట్టుబడులు తిరిగి రాని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు.

గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇవ్వకపోవడం రైతులపై పెద్ద భారమని విమర్శించారు. “రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చర్యలు ప్రారంభించి, రైస్ మిల్లులను కేటాయించి, బోనస్ చెల్లించాలి” అని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం నాయకులు బలెం స్వామి, రూప లింగయ్య, సత్తయ్య, గిరి లింగస్వామి, గిరి అచ్చమ్మ, భాగ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.





# చౌటుప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల విజయోత్సవ సంబరాలు

**జాతీయ రహదారిపై బాణాసంచా**
**పేల్చి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు**

**చౌటుప్పల్, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మునుగోడు ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఇది ప్రతిపక్షాలకు చెంప పెట్టని అన్నారు రెండు సంవత్సరాల కాలంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు సన్నబియ్యం ఇందిరమ్మ ఇళ్ళు రైతులకు మద్దతు ధర మరియు 60 వేలు ఉద్యోగాలు, ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రజా ప్రభుత్వమని తెలియజేశారు ఇదేవిధంగా రానున్న అన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు

చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉబ్బు భద్రయ్య మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపాలిటీ అధ్యక్షులు అధ్యక్షులు సురవి నరసింహా గౌడ్ మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్ ,బాబా షరీఫ్, బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి షాదిఖాన చైర్మన్ ఎండి కరీం,మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ నాయకులు ఆవుల యేసు యాదవ్ పాక చిరంజీవి యాదవ్, జాల శ్రీకాంత్ యాదవ్,రాచకొండ భార్గవ్ బొంగు జంగయ్య గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, గౌస్ ఖాన్,మరియు నాయకులు చెరుకు లింగుస్వామి గౌడ్ బత్తుల విప్లవ గౌడ్,పెద్దగోని రమేష్ గౌడ్,అశ్విన్ గౌడ్, చెంచాల శ్రీనివాస్ అర్ధ వెంకటరెడ్డి మలిగే మల్లేష్ కంచరకుంట్ల రాంరెడ్డి పస్తాం గంగారాములు బండమీది వెంకటేశం మారగోని శేఖర్ బండమీద ఎల్లయ్య మీసాల శ్రీకాంత్ నల్ల నరసింహా



బొమ్మిని సాయిరాం మాదని గోపాల్ గోపనబోయిన మహేష్ ,బొంగు శ్రీను, వెంకటేష్ తొర్పునూరి రవి గౌడ్ ఎస్.కె చాంద్ పాషా వర్కల రాము దొనకొండ కృష్ణ పబ్బతి వెంకటేశం ఎజాష్ పాషా ఆవుల రాజు ,ఆవుల గణేష్,కానుగు శేఖర్,యాదవ,, పోలోజు శ్రీనివాసాచారి సంఘం నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్ నల్ల పర్వతాలు యాదవ్ ఒంటెల రవి యాదవ్,మస్తాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# శాలిగౌరారంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**నల్లగొండ,నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** శాలిగౌరారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ ప్రత్యర్థి మాగంటి సునీత పై వల్లాల నవీన్ యాదవ్ అఖండ విజయం సాధించిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా కాల్చి, సంబరాలు అంబరాన్నంటే విధంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నెబోయిన సుధాకర్,పెరుమాండ్ల నరేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతూ గత 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అర్హులైన ఏ ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేయక పోగా పబ్బం గడిపిన సంధర్భం అందరికి తెలిసిందే,ఇపుడు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదేనని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసి ప్రతి పేదింటి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయార న్నారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ ని ప్రతి పక్ష పార్టీలు అన్నీ కలిసి రౌడీ,గుండా అని పనికిమాలిన మాటలు అంటూ ప్రచార ఆర్భాటాలు నిర్వహించి,ఎన్ని కుట్రలు చేసిన నవీన్ యాదవ్ గురించి నియోజకవర్గ ప్రజల అందరికీ తెలుసు,నిత్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాజ సేవ చేస్తూ,పేద ప్రజల కోసం పనిచేసే నవీన్ యాదవ్ కు ప్రజలు పట్టం కట్టి మంచి విజయం అందించి నిరూపించారన్నారు. మరొకసారి జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలకు శాలిగౌరారం మండలం తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య,మండల ప్రధాన కార్యదర్శి కోఆర్డినేటర్ అన్నెబోయిన అనిల్‌లి, మండల నాయకులు,తాందారి సత్తయ్య,చాడ జితేందర్ రెడ్డి,గరిగంటి శంకర్,బండగొర్ల భద్రయ్య,కంది మహేష్,భూపతి శ్రీను,ఆకుల శ్రీనివాస్,జోలం రమేష్



తిరుపారి మల్లయ్య,ఓబిసి జిల్లా కార్యదర్శి నిమ్మల క్రిష్ణమూర్తి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్, మండల ఉపాధ్యక్షులు దొంతూరి రామచంద్రు,యూత్ కాంగ్రెస్, మైనార్టీ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్,షేక్ ఇబ్రహీం, సోషల్ మీడియా మండల యాదవ్,కంది వెంకన్న,సైదులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యుఐ నాయకులు రావుల శంకర్, శిల్లంశెట్టి సాయి గణేష్,సుల్తాన్ రమేష్,లోడె సుధాకర్,బుర్రె లింగరాజు, గండమల్ల సైదులు, రహీమ్,కప్పల సంతు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా బాలల దినోత్సవం

**చౌటుప్పల్, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చందన పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జవహర్లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి,కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐశ్వర్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ దంత వైద్యులు పాశం శివకుమార్ విచ్చేశారు.సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలకు శుభాకాంక్షలు చెప్పి దంతాలకు సంబంధించిన కొన్ని సూచనలు ఇచ్చారు.ప్రతిరోజు రెండుసార్లు కళ్ళు తోముకోవాలి దంత సంరక్షణ ఎలా తీసుకోవాలో, దంత సమస్యలను అశ్రద్ధ వహించొద్దని, జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, పిల్లలకు చిన్నప్పటినుండే వారి గమ్యాలకు చేరుకోవడానికి నిర్దిష్ట ప్రణాళిక వేసుకొని ఆచరించాలని తెలియజేశారు. విద్యార్థులు తప్పక పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అవ్వరు రామేశ్వరి గారు మాట్లాడుతూ నెహ్రూ గారు బాల్యం నుండి ప్రధానిగా ఎలా ఎదిగారని, ఆయన 17 సంవత్సరాలు ప్రధానిగా పనిచేశారని ఆయన మన దేశానికి విశేషమైన సేవలు అందించారని ఆయన స్ఫూర్తిగా తీసుకొని పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిల్లల మనసు తెల్లకాగితం వంటిదని మనం వారికి ఏది నేర్పితే అది నేర్చుకుంటారని, మనం వేసిన ముద్ర అలాగే ఉంటుందని అదే ఆచరిస్తారని కాబట్టి పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు కే స్వప్న, పద్మ అర్చన జి స్వప్న గీత జగదీశ్వరి దీప లావణ్య ఉష తేజ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# అంబిటాస్ ది స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**చౌటుప్పల్, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అంబిటాస్ ది స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకున్నారు స్కూల్ ప్రిన్సిపాల్ అంబికా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు అనంతరం మాట్లాడుతూ చాచా నెహ్రూ గారి జన్మదినవేడుకలను బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని విద్యార్థులకు వివరించారు అలాగే విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి బాలలు విద్యార్థి దశ నుండే మంచి క్రమశిక్షణ నడవడిక అలవర్చుకోవాలని అన్నారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో అలరించారు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జైపాల్ రెడ్డి డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రినిటీ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**చౌటుప్పల్, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హై స్కూల్ ఐఐటి జోన్లో శుక్రవారం బాలల దినోత్సవం సంబరాలు ఘనంగా చేశారు స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేశారు అనంతరం మాట్లాడుతూ నెహ్రూ జన్మదిన వేడుకలను బాలల దినోత్సవం గా జరుపుతారు మరియు విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి విద్యార్థి దశలో క్రమశిక్షణ మంచి నడవడిక కలిగి



ఉండాలని అన్నారు విద్యార్థులు నెహ్రూ వేషధారణ వేశారు మరియు విద్యార్థులు వివిధ రకాల వేషధారణలో వచ్చారు అలాగే విద్యార్థులచే సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు విద్యార్థులు ఆట పాటలకే సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు ఉపాధ్యాయులు అనూష చందన జ్యోతి శిరీష అనసూయ లావణ్య సంతోష రాణి హారిక రత్న భార్గవి సింధు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా కేంద్రం సెవెన్ స్టార్ హోటల్ దగ్గర శాస్త్ర స్కూల్ లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశ్యంతో పలు వివిధ జాతీయ నాయకుల, దేశమూర్తుల, వేషాధరణలతోపాటు,క్విజ్ ప్రోగ్రాములు, ఆటపాటలు,



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శీల్డులు, మెమెంటోలు అందజేసి ప్రోత్సహించారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు విద్యతో పాటు ఆటపాటలు కూడా అంతే ముఖ్యమని ఉపాధ్యాయులు గుర్తు చేశారు. ఈ వేడుకల్లో స్కూల్ చైర్మన్ మైనం చంద్రశేఖర్, డైరెక్టర్స్ కరుణ రావు, పుష్పలత ,ప్రిన్సిపాల్ టి నాగరాజు, ఏవో సురేందర్ నాయుడు,ఉపాధ్యాయులు, స్టాఫ్ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు.

# కరాటే రాష్ట్రస్తాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):** 69వ ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్ జి యఫ్ ఎల్ కరాటే పోటీలకు దేవరకొండ మండలానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులు రాష్టస్తాయి పోటీలకు ఎంపికైనట్లు జె కె ఏ ఎల్ షాటకాన్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ తెలిపారు. అండర్–17 బాలుర,బాలికల 58 కేజీ విభాగం నుండి గుండాల శివరామకృష్ణ, 52 కేజీ విభాగంలో కొండపల్లి అక్షయ , అండర్–14 బాలుర బాలికల 46 కేజీ విభాగంలో నుండి అభిష తెబాయ్ ,45 కేజీ విభాగంలో ఆర్ సాయి ప్రశాంత్ ,38 కేజీ విభాగంలో శ్రీరాముల అనంతలక్ష్మి దేవరకొండ జె కే ఏ ఎల్ కరాటే అసోసియేషన్ నుండి గెలుపొందారు, వారికీ దేవరకొండ ఎస్ ఐ చేతుల మీదుగా





మెడల్స్ మరియు సర్టిఫికెట్ అందజేశారు ఆర్ కె సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, అలంపల్లి రాము, డాన్స్ మాస్టర్ జగన్, గుండాల వెంకట్ యాదవ్ మరియు విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## వివాహా మహోత్సవంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): శుక్రవారం చందంపేట మండలంలోని కంబాలపల్లి గ్రామానికీ చెందిన శ్రీమతి శ్రీ బొమ్ము సైదమ్మ క్రీ,, శే,, గోవింద్ యాదవ్ గార్ల కుమారుడు (మహేష్ యాదవ్ నాగలక్ష్మి) ల వివాహా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి సభ్యులు & పిఏసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, ఇప్ప తిరుపతి రెడ్డి, బందేల తిరుపతయ్య, వెంకులు, హరీష్ చారి, శ్రీను, శేఖర్, అంజి, పుల్లయ్య, శివ, అంజి, రామాంజనేయులు, శ్రీనివాస్, మరియు తదితరులు పాల్గొన్నారు

## భా.జ.పా. ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

నాంపల్లి, నవంబర్ 14(వార్త వేదిక సూర్య):
నలగొండ జిల్లా నాంపల్లి మండలంలో బీహార్ ఎన్నికల ఫలితాలలో భాగంగా NDA ప్రభుత్వం భారీ విజయం సాధించినందుకు గాను నాంపల్లి మండలం అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది.భారత ప్రధానమంత్రి



మాన్య శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అందుకే బీహార్ ప్రజలు NDA కి పట్టాం కట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు, BJYM మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, కామిశెట్టి శ్రీనివాస్,నాంపల్లి శంకర్,కర్నాటి సాంబశివ,పొలగోని నాగరాజు, సుంకరి శంకర్ గౌడ్, నాంపల్లి శివ, ధరమ్ సింగ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కల్తీ మద్యంగా ఉందని అనుమానస్పదంతో
## ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు

గట్టుప్పల, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): గట్టుప్పల మండల కేంద్రంలో లక్ష్మి వైన్ షాపులో ఓ వ్యక్తి 100 పేపర్స్ ఫుల్ బాటిల్ తీసుకొని మద్యం సేవించడంతో కల్తీగా ఉండడంతో అనుమానం రావడంతో వెంటనే ఆ వ్యక్తి ఎక్సైజ్ శాఖకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వెంటనే ఎస్సై స్వాతి అక్కడ కు చేరుకొని బాటిల్ ను స్వాధీనం చేసుకుని,కొన్ని శాంపిల్స్ ను సేకరించారు. స్వాధీనం చేసుకున్న శాంపిల్స్ ను ల్యాబ్ కు తరలించినట్టు తెలిపారు. వచ్చిన రిపోర్ట్ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.




## చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

నల్లగొండ,నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నేస్తం సొసైటీ కార్యాలయంలో హెచ్. ఐ. వి బాధిత చిన్నారులకు, ధాత తోటి మురళి సహకారం తో పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం శ్రీనివాస్ రెడ్డి (రెడ్ క్రాస్ సొసైటీ ), ఎ ఆర్టి డాక్టర్లు డా. హర్ష వర్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు అందరు నిరుత్సాహానికి గురికాకుండా మందులతో పాటు మంచి పౌష్టికాహారాన్ని తీసుకొని ధైర్యంగా, ఆరోగ్యంగా




ఉండాలని మంచి ఉన్నతమైన చదువులు చదువుకొని, భవిష్యత్తు లో మంచి ప్రయోజకులు కావలని కోరారు. జిల్లా వ్యాప్తంగా హెచ్. ఐ వి బాధిత చిన్నారులకు, పెద్దలకు నేస్తం సొసైటీ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముందు, ముందు మా వంతు గా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఎ ఆర్టి డాక్టర్లు మాట్లాడుతూ.. ఆ ఆర్టి మందులను క్రమం తప్పకుండా శ్రద్ధగా వేసుకోవాలని,, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో "నేస్తం సొసైటీ" అధ్యక్షులు కె. వెంకన్న, డాటా మేనేజర్ జలీల్,రవి, మధు, పి.సి శ్రీనివాస్, సైదులు, హెచ్ ఐ వి బాధిత చిన్నారులు,వారి తల్లిదండ్రులు, టి బి అలెర్ట్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేతి బొటనవేలు గోరుపై నెహ్రూ చిత్రపటం

నల్లగొండ,నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): కనగల్లు మండలం బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన కారింగు జానయ్య గౌడ్ గత 20 సంవత్సరాలుగా కుడి చేతి బొటనవేలు గోరును పెంచుతున్నాడు. తెలుగు బుక్ నేషనల్ రికార్డ్, తెలంగాణ బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్ లో చోటు దక్కించుకున్నాడు. గతంలో తన బొటనవేలు గోరుపై వివిధ సందర్భాలను బట్టి ఎన్నో చిత్రాలను గీసినాడు ప్రస్తుతం తన గోరు పైన నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటాన్ని గీయడం జరిగింది.

ప్రస్తుతం జానయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కనగల్లులో డ్రాయింగ్ టీచర్ గా పని చేస్తున్నాడు. ప్రస్తుతం గోరు సైజు పొడవు 15 సెంటీమీటర్లు వెడల్పు రెండు సెంటీమీటర్ ఉన్నది.










## ఘనంగా ఓక్స్ వ్యాలీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**ప్రిన్సిపాల్. వర్ష, డైరెక్టర్లు వి.జగన్మోహన్ రెడ్డి, డి. శ్రీనివాసచారి**

అల్మాస్‌గూడ హైదరాబాద్, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): అత్యంత విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా చిన్నారులకు పోటీ ప్రపంచాన్ని తట్టుకొని నిలబడేలా అనేక కార్యక్రమాలతో పాటు శుక్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్థానిక" ఓక్స్ వ్యాలీ" హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ వర్ష, డైరెక్టర్లు వి. జగన్మోహన్ రెడ్డి, డి. శ్రీనివాసచారి ఆధ్వర్యంలో నెహ్రు చిత్రపటానికి పూలమాలవేసి అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల చేత దేశభక్తి గీతాలు, వ్యాసరచన, వకృత్వం, క్విజ్ లాంటి పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులలో దాగి ఉన్న టాలెంట్ తో పాటు వారిలోని సృజనాత్మకత పాటు వారి యొక్క నైపుణ్యాన్ని శక్తి సామర్థ్యాలను , ఒక స్వచ్ఛమైన నాయకత్వపు లక్షణాలను వెలికి తీయడంలో ఒక ప్రత్యేక శైలి. ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కటి విద్యతోపాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మారుతున్న విద్యా విధానంలోని మార్పులను గుర్తించి దానికి అనుగుణంగా శిల్పి చేతిలో విగ్రహం వలె పిల్లలు నాటి నుండి నేటి వరకు తీర్చిదిద్దబడుతూ ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారు చాలామంది ఉన్నారు. అతిశయోక్తి కాదు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించినటువంటి కార్యక్రమాలు చిన్నారులతో పాటు వారి యొక్క తల్లిదండ్రులను కూడా ఆకట్టుకున్నాయి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీలత రాథోడ్ ఇన్చార్జి వెంకట్ రెడ్డి, స్వాతి విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది స్థానిక నాయకులు తల్లిదండ్రులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలి

**గాంధీజీలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు**

**నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు**

**ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

నాంపల్లి, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను విద్యార్థులకు సూచించారు. మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులందరూ మంచి లక్ష్యాలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాలను పిల్లలకు వివరించారు. ప్రపంచంలో ఉత్తమ శక్తిగా ఎదిగే అవకాశం మన దేశానికే ఉందని అన్నారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలను విద్యార్థుల అలవర్చుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో, దేశ పురోగాభివృద్ధిలో బాలలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాలల దినోత్సవాన్ని పిల్లల హక్కులు, సంక్షేమం మరియు విద్యను ప్రోత్సహించడానికి అంకితం చేయబడిందని తెలిపారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, డాన్స్ మాస్టర్ తరుణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రభుత్వానికి అండగా
## జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదములు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్**

దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలో స్థానికంగా ఉన్న కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై పూర్తి నమ్మకం తో ఉన్నారు అనేదానికి నిదర్శనం నేడు ప్రకటించిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలు అని తెలిపారు. అదేవిదంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరో పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది అని దిమావ్యక్తం చేశారు. అదేవిదంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ఇంచార్జి గా వ్యవరించిన రెహమాత్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వేసిన ప్రజలకు,కాంగ్రెస్ కార్యకర్తలకు మరియు అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కష్టపడి పని చేసిన దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు వారికీ సంపూర్ణ సహకారం అందించిన రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అదేవిదంగా జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో విజయకేతనం ఎగురవేసిన సందర్బంగా పార్టీ శ్రేణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం చేసి, ఈ గెలుపులో భాగస్వామ్యం కల్పించిన నేనావత్ బాలు నాయక్ కి నియోజకవర్గం ప్రజల, నాయకుల తరుపున ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: ఏఎస్పీ మౌనిక

దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య):
విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు శుద్ధిలో భాగంగా మండల కేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్ లో గల మాంగల్య ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు మత్తు పదార్థాలతో విద్యార్థులు తప్పుదోవ పట్టడంతో వారి భవిష్యత్కు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు బానిపై జీవితాలను నాశనం చేసుకుంటు న్నారు. గంజాయి, మత్తు పదార్థాలు తాగితే ఆరు నెలల వరకు దాని ప్రభావం శరీరంలో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్తో విద్యార్థులు హద్దులు దాటుతున్నా ప్రవర్తనలు తల్తెతున్నాయన్నారు. ఇలా కొనసాగితే సమాజానికి కలిగే చేటుతో పాటు మానసిక పురోగతి తగ్గుతాయన్నారు. సెల్ ఫోన్ అతిగా వాడటం వలన చెవి, కంటి



సమస్యలతో పాటు మేడనొప్పి రానున్నాయన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే సత్ప్రవర్తనను అలవర్చుకొని లక్ష్యం వైపు నడవాలని సూచించారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే యువత జీవితం అంధకారం అవుతుందని యువత సన్మార్గంలో నడిచి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. చాప కింద నీరుల ప్రవహిస్తున్న డ్రగ్స్ మాఫియాను అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో సీఐ నవీన్ కూమార్, ఎస్ఐఐ అజ్మీర రమేష్, ఎంఈవో నాగేశ్వరరావు, ఉపాద్యాయులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

### ఆటో ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ పత్తి కూలీలకు
## 3 లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం చెల్లించాలి

దేవరకొండ, నవంబర్ 14 (వార్తా వేదిక సూర్య): పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన ఆటో ప్రమాదంలో గాయపడిన వ్యవసాయ పత్తి కూలీలకు 3 లక్షలు ఆర్థిక సాయం ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్లో గాయపడిన కూలీల ను సందర్శించి జరిగిన పరిస్థితిని తెలుసుకొని ఈ సందర్భంగా కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ పీఏ పల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామానికి చెందిన య.స్సీ బీసీ కులము చెందిన వారు గతంలో నాగార్జున్ సాగర్ ముంపు గురైన భూ నిర్వాసితులు వీరికి ఎలాంటి భూములు లేక వలస కూలీలుగా మారారు వారు ఆవేదన వ్యక్తం చేశారు అందులో భాగంలో నేరేడుగొమ్ము మండలం కాచరాసపల్లి గ్రామంలో పత్తి తీయటానికి ఆటోలో వెళ్లి



సందర్భంలో ఈ ప్రమాద సంఘటన జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి హామీ ఈ గ్రామంలో పనులు చూపించపోవటం వలన ఈ వలసకు కారణం అవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి హామీ పనులు కల్పించి వలసలు నివారించాలని అధికారులు కోరారు వ్యవసాయ కూలీలకు వలసలు వెళ్లి సందర్భంలో రోడ్ యాక్సిడెంట్లు జరిగే సందర్భాలు ఎన్నో ఉన్నాయి గతంలో 2021 లో వద్దిపట్ల గ్రామపంచాయతీ పడమటి తండా గ్రామ గిరిజనులు ట్రాక్టర్ ఇతర ప్రాంతాలకు పనులు వెళ్తుండగా ఏఎంఆర్పి కాలువలో ట్రాక్టర్ నీటిలో పడి 8 మంది చనిపోవడం జరిగింది కేవలం రెండు లక్షలు మూడు లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వటం జరిగింది. ఇది నామాత్రంగా ఇవ్వడం జరిగిందని వారన్నారు ఇప్పటికైన ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఇలాంటి ప్రమాదాలకు వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేసి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నీకి డిమాండ్ చేశారు గాయపడిన కుటుంబాలకు మూడు లక్షలు ఆర్థిక సాయం అందించాలని తీవ్రమైన గాయపడిన వారికి మెరుగైన వైద్యం చేయించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రవణపల్లి వెంకటయ్య రామావత్ దసురు బోడయ్య తదితరులు పాల్గొన్నారు




# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29 మూవీ ఈవెంట్

## పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి

మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని




మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇంబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్స్ట్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2?



టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది. చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు చిత్రం'తో రానుండగా, బాలయ్య 'అఖండ 2'తో దుమ్మురేపేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో 'అఖండ 2 ఎప్పుడు రిలీజవుతుంది?', 'సంక్రాంతికేనా?' అని ప్రశ్నలు కురిపిస్తున్నారు. మేకర్స్ త్వరలోనే రిలీజ్‌పై స్పష్టమైన ప్రకటన ఇవ్వనున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో అఖండ 2 రిలీజ్ డేట్ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.





# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.




# షారూఖ్ ఖాన్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు

'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్.

ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట. ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

# ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా నటించబోతుంది.

# శ్రీవారిని దర్శించుకున్న అంజలి



కలియుగ దైవం తిరుమల శ్రీవారిని నటి అంజలి, నటుడు శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో వీరిద్దరూ కలిసి స్వామివారి దివ్య దర్శనంలో పాల్గొన్నారు. దర్శనం పూర్తయిన తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వారికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి పవిత్ర తీర్థం ప్రసాదాలు సమర్పించారు. 'గీతాంజలి', 'గీతాంజలి మళ్లీ వచ్చింది' వంటి సూపర్‌హిట్ చిత్రాలతో నటి అంజలి, నటుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.

# అలనాటి నటి కామినీ కౌశల్ కన్నుమూత

హిందీ చిత్రసీమలో దాదాపు ఏడు దశాబ్దాల పాటు నటిగా తనదైన ముద్ర వేసిన కామినీ కౌశల్ (98) కన్నుమూశారు. 1946 నుండి 1963 వరకూ కథానాయికగా రాణించిన ఆమె ఆ తర్వాత క్యారెక్టర్ ఆర్టిస్టుగా కొనసాగారు. చివరగా కామినీ కౌశల్... షాహిద్ కపూర్ 'కబీర్ సింగ్' లో నటించారు. తెలుగు 'అర్జున్ రెడ్డి'లో కాంచన పోషించిన హీరో నానమ్మ పాత్రను హిందీలో ఆమె చేశారు. ఆ తర్వాత ఆమీర్ ఖాన్ 'లాల్ సింగ్ చద్దా' లో గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. దీనికి ముందు ఆమె 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్'లోనూ నటించారు.



1927 ఫిబ్రవరి 24న కామినీ కౌశల్ లాహోర్ ఓ ఉన్నత విద్యావంతుల కుటుంబంలో జన్మించింది. ఆమె అసలు పేరు ఉమ. తొలిసారి ఆమె 1946లో 'నీచ నగర్' సినిమాలో నటించింది. చేతన్ ఆనంద్ తెరకెక్కించిన ఆ సినిమాలో ఆయన భార్య ఉమ కూడా నటించారు. అందువల్ల తన పేరును కామినీగా మార్చుకోవాల్సి వచ్చిందని ఆమె అప్పట్లో తెలిపారు. 'దో భాయ్ , షాహీద్ , నదియా కే పార్, జిద్దీ , షబ్నం, పారాస్, నమూనా, అర్జూ, జంజర్, ఆబ్రూ, బడే సర్కార్, జైలర్, నైట్ క్లబ్, గోదాన్' తదితర చిత్రాలు నటిగా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. హీరోయిన్ పాత్రలకు స్వస్తి పలికి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మారిన తర్వాత కామినీ కౌశల్ 'దో రాస్తే', అన్హోనీ, ప్రేమ్ నగర్, మహా చోర్' వంటి చిత్రాలలో నటించారు. కెరీర్ ప్రారంభం నుండి కామినీ కౌశల్ అనేక అవార్డులను అందుకున్నారు. సంచలన పాత్రలను పోషించడం కంటే నటిగా తనకు మంచి గుర్తింపు వచ్చే పాత్రలకే ఆమె ప్రాధాన్యం ఇచ్చారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**